నాలుగు పేజీలు ఐ.జి0-1-0

గోలకొండపత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ „ 13-0-0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

గోలకొండపత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

స్థాపితము 1925
రిజిష్టర్డు నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంపుటము 7
సంచిక 147

హైద్రాబాద్ 26-6-54 శనివారం

26.6.54

100337

కవిరాజ్ ఎన్ ఎన్ సెన్ యొక్క
కవిరాజ్ పిష్టి
కలరా, విరోచనములకు, మంచి గృహ చికిత్స
వెల మాత్ర 1 కి, రు. 1-0-0 మాత్రమే.
KAVIRAJ N.N. SEN & Co. LTD.
CALCUTTA-3

ప్రబుద్ధాసియా చిహ్నంగా నెహ్రూ-చౌ సంప్రదింపులు ప్రారంభం

విశాలాంధ్ర నిర్మాణమే ప్రజా వాంఛితం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో తీర్మానం

ఖమ్మం, జూన్ 25

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గము, ప్రతినిధుల అత్యవసర సమావేశం జూన్ 20 వ తేదీన డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరావు గారి అధ్యక్షతన జరిగి విశాలాంధ్రనిర్మాణానికి సుముఖంగా యీ క్రిందితీర్మానం ఆమోదించబడింది:

"దేశప్రజల సమైక్యతను భంగపరిచే ఏ మిత్రం అంతకు మునుపు సహజంగా ఉన్న భాషాప్రాంతాలను విడగొట్టి బ్రిటిష్ పాలకులు త్రాత్త రాష్ట్రాలు ఏర్పాటుచేసిఉన్నారు. వాటిని తొలగించి తిరిగి పురిపాలనా సౌలభ్యానికై ఆర్థికపరిపుష్టంగల భాషారాష్ట్రాలు ఏర్పాటు కావాలని ప్రజలు వాంఛిస్తున్నారు. ఆంధ్రులు స్వతంత్రంగా రాష్ట్రంలో మనియాన్నమాటవాస్తవాన్ని విడదీయడం దేశభద్రతకు ప్రమాదకరమవుతుంది. పి. సి. సి. నేడికముందు రాష్ట్ర విభజనను భాషారాష్ట్రాలను కోరిన 31 మంది తెలంగాణ ప్రతినిధులే ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని ధోరణిమార్చడం ఖమ్మం జిల్లా ప్రజలకు ఆశ్చర్యం గొలుపుతున్నది. పంజాబ్ బెంగాల్ విభజన వల్ల అక్కడి ప్రజలు పడుతున్న కష్టనష్టాలనుండైనా ఆంధ్రులు గుణపాఠం గ్రహించాలి. రెండు తెలుగు రాష్ట్రాల కాదలు విశాలాంధ్ర మెందుకేర్పడరాదో స్పష్టంగా చెప్పడంలేదు.

ఒకవేళ ఆంధ్రరాష్ట్రం ఏర్పడడమే శ్రేయస్కరం. 35 మిలియన్ల ఆంధ్రుల తరఫున 31 మంది తెలంగాణ ప్రతినిధులు తెలుపరించిన అభిప్రాయం సత్యదూరమైంది. ఈ సమస్య ఆంధ్రుల సమస్య మాత్రమేకాదు, జాతీయ సమస్య.

చైనా, అమెరికా, రష్యా ఐరోపాల్లో అధిక జనాభాగల రాష్ట్రాలున్నాయి. పెద్దరాష్ట్రాల ఏర్పాటువల్ల పరిపాలనా సౌలభ్యం ఏర్పడుతుంది. చిన్న చిన్న రాష్ట్రాలేర్పరచి ధనం ఎక్కువ వినియోగించేకన్న పెద్ద రాష్ట్రాలతో నిర్మాణకృషి తగురీతిని జరుపడంతేలిక. ఇదివరకు హెచ్. పి. సి. సి. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ కానించిన తీర్మానమే తెలంగాణ ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరిచేదిగా ఉంది. కనుక హైద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్ర మేర్పడాలని డి. సి. సి. అభిప్రాయపడుతున్నది. (ఎ. ఎస్. ఎస్)

విశాలాంధ్రకే సుముఖత

త్వరలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

వరంగల్, జూన్ 25

"విశాలాంధ్ర స్థాపనలో తెలంగాణా కాంగ్రెసువాళ్లో కొద్దిమంది తప్ప చాలామంది నాయకులు తెలంగాణా 8 జిల్లాలుకలిసి "విశాలాంధ్ర" ఏర్పరచుటకు సుముఖంగా ఉన్నట్లు నేడు మా వరంగల్ విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా విశాలాంధ్ర ఏర్పడటం చాలా అవసరమని తెలంగాణా ప్రజల సర్వులో ముఖాభివృద్ధికే కాక ఆర్థిక, రాజకీయాభివృద్ధికి కూడా విశాలాంధ్రము ఏర్పాటుకావాలని పెద్దూరు కాంగ్రెస్ వారు భావిస్తున్నట్లుతమకు వ్రాశారు.

కొంతమంది దీనికి వ్యతిరేకిస్తున్నప్పటికి వారి వ్యతిరేకత హృదయపూర్వకమయినదికాదని కూడా తెలుస్తున్నది. ఇకపోతే నిజాంనవాబ్ విశాలాంధ్రకు గవర్నరుగా ఉండటం ఎవరికీ యిష్టం లేదని మాత్రం ఒకప్రఖ్యాతకాంగ్రెసు నాయకుడు నేడిచ్చుట వక్కాణించాడు. ఈవిషయంలో సమగ్రముగా చర్చ చుటకు కొద్దిరోజులలోనే తెలంగాణా కాంగ్రెసు కార్యకర్తలు సమావేశం కాగలరని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది. ఒకవేళ హైద్రాబాద్ కానియెడల; పురాతన నగరమగు ఓరుగల్లు రాజధానిగా విశాలాంధ్ర ఏర్పాటు చేయుటకై కృషిసల్పగలరట.

[మా.వి]

రాష్ట్ర విభజన కూడదు

శ్రీ ఎం. రామచంద్రరావు గారి ప్రకటన

హయిద్రాబాద్, జూన్ 25

హయిద్రాబాదు రాష్ట్రం విధిజం పబడి భాషారాష్ట్రాలేర్పడినందువల్ల ఏర్పడే ప్రమాదాన్ని గుర్తించి ప్రజలు నిర్భయంగా నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలను రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘానికి తెలుపవలసిందిగా నేడు రాష్ట్రవిభజన వ్యతిరేకసభ కన్వీనర్ శ్రీ ఎం. రామచంద్రరావు ఒక ప్రకటన చేశారు. హయిద్రాబాదురాష్ట్రం యిలాగే ఉంచబడి 'ఎ' రాష్ట్రంచేయబడాలని ఆయన కోరారు.

ఒక్కకమ్యూనిస్టుపార్టీతప్ప పి.సి.సి గాని, పి.ఎస్.పి గాని రాష్ట్రవిభజన, భాషారాష్ట్రాల నిర్మాణంవట్ల అగ్రనాయకులలోనే భేదాభిప్రాయాలకు ఆలవాలమయ్యాయంటూ యీ అభిప్రాయభేదాల నాయన తనవాదనకు బలంగా పరిగ్రహించారు. రాజకీయాందోళనమే ప్రధానాశయంగాగల పార్టీలు నాయకుల ఒత్తిడికిలొంగక యీ సమస్యను పరిపాలన, ఆర్థికశాఖ చారిత్రిక నిపుణులతో క్షుణ్ణంగాచర్చించి పరిష్కరించుకోవాలనీ శ్రీ ఎం. రామచంద్రరావుగారు కోరారు.

(ఎ.ఎస్.ఎస్)

హ్యూమనిస్టు పార్టీ

బాధలకు గురౌతున్న ప్రజలకు విజ్ఞప్తి

హయిద్రాబాద్, జూన్ 24

ఆల్ ఇండియా హ్యూమనిస్టుపార్టీ హయిద్రాబాదు శాఖ వారు ఇలా తెలుపుతున్నారు:

"మాకు గ్రామముల నుండియా, తాలూకాల నుండియు పోలీసువారు ప్రజలను అవకాశము దొరికినప్పుడు అన్యాయముగా బాధపెట్టుచున్నట్లు ఇతరమయిన కఠిన నిర్బంధములుచేయుచున్నట్లును వార్తాపత్రికల వల్లనూ, తరచుగా విన్నములుగానూ వార్తలువచ్చుచున్నవి. అందువలన అట్టిబాధలకు లోనవుతున్న ప్రజలు తమను పోలీసు పెట్టువారు బాధలను క్రిందిచిరునామాకు తెలియజేసిన మాపార్టీ తగు దర్యాప్తు తీసుకొని ఇకముందు పోలీసువారు ప్రజలకు యే విధమయిన కష్టము పెట్టకుండా పర్యవేక్షణమునకు తగునటోయము చేయగలమని తెలియజేయుచున్నాము.

ప్రపంచ రాజకీయ ప్రాధాన్యంకలిగిన చారిత్రాత్మక సంఘటన

న్యూఢిల్లీ, జూన్ 25

ఆసియాలో శాంతి అభివృద్ధికి నూతనస్ఫూర్తి లభించగలదను ఆశాభావ వాతావరణంలో యీ వేళ సాయంత్రం 3-30 లకు నెహ్రూ బసలో ఇద్దరు ఆసియా అగ్రనాయకులు భారత ప్రధాని నెహ్రూ, చైనా ప్రధాని చౌ ఎన్ లైల మధ్య చారిత్రాత్మక సంప్రదింపులు ప్రారంభమయ్యాయి.

ప్రాథమికాంశాలను గురించి జరిగిన యీ సంప్రదింపులు లాంఛనప్రాయమైనవని తెలుస్తున్నది. నేడు ఇరు ప్రధానుల సమావేశం టీ ఇంటర్వల్‌తోకలిసి రెండు గంటల 45 నిముషాలు సాగాయి.

నేటిరాత్రి ప్రధాని నెహ్రూతో విందు గుడిచిన అనంతరం తిరిగి చౌ ఎన్ లై ఏకాంతంగానయ్యదింపులు ప్రారంభించారు.

ప్రధానుల సంప్రదింపులకు ముందు ఒక గంటసేపు చౌ ఎన్ లై నలహాదారులు చియోకువాన్‌హో, హాంగ్ చోజాలు, కార్యదర్శులు చాంగ్ వెన్ చిన్, కూపోచాంగ్‌లు ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయ [illegible] కార్యదర్శి సోవానసిట్‌లు భారత విదేశాంగశాఖ కార్యదర్శి ప్రధాని ఎస్. ఆర్. పిళ్లై కార్యదర్శి ఆర్. కె. నెహ్రూలతో సంభాషించారు.

ప్రధాని నెహ్రూ, ప్రధాని చౌ ఎన్ లైల సంభాషణలు దుబాసీల ద్వారా నడిచాయి. ప్రధాన సమస్యల పట్ల ఇరు ప్రభుత్వాల అభిప్రాయాలు ఇతఃపూర్వం ఎరిగిఉన్నవే గనుక ప్రాథమికాంశాలపై ఎక్కువ సమయం వెచ్చించనక్కరలేక పోయింది. రేపు యీ సంప్రదింపులు ఒక ఒడ్డుకు చేరగలవని భావించబడుతున్నవి. అందుకనే రేపు సాయింకాలం వరకు యీ సంప్రదింపులుతప్ప చౌ ఎన్ లైకు ఏ కార్యక్రమమూ ఉంచబడలేదు.

నెహ్రూచే సంప్రదింపులు ఇండో చైనా సమస్యకే పరిమితం కాకపోయినప్పటికీ నేడు మాత్రం తక్షణ ఇండో చైనా యుద్ధవిరమణ విషయం ఆలోచింపబడిందని తెలుస్తున్నది. ఇండో చైనాలోశాంతిని నాంచిస్తున్న చౌ ఎన్ లై తదనుకూల చర్యలు తీసుకోడానికల అవకాశాలను నెహ్రూకు [illegible] పెప్పాడట.

ఇండోచైనా యుద్ధ విరమణ, వియా యుద్ధవిరమణ సాగింపు విషయాలేకాక ఆసియా రాజ్యాల సమైక్యతను భంగపరుస్తూ ఆసియా రేయితం రాజ్యాలు సైనిక కూటములను సంస్థలను తయారు చేయడం భగ్నపరుపబడటంకూడా చౌ ఎన్ లై కోరినట్లు తెలుస్తున్నది. ఈ అభిప్రాయాన్నే పార్లమెంటులో ఇటీవల నెహ్రూ వెల్లడించి ఉన్నందున చౌ కోరిక నెహ్రూను మరింత గాఢంగా ఆకర్షించి ఉండగలదు. తన జెనీవా సమావేశ ప్రసంగంలోగా, హిందూ పత్రిక విశేషభిరతో ఇంటర్వ్యూలోను చౌ ఎన్ లై వెల్లడించి యున్నట్లు ఆసియా సమస్యలపై ఆసియా రాజ్యాలు పరస్పరం సంప్రదించుకోవాలన్న అభిప్రాయానికి నెహ్రూచే సంప్రదింపులు ప్రథమ దశఅనీ అందువల్ల వీటికి ప్రాముఖ్యం కలదనీ భావించబడుతున్నది. ఢిల్లీలో దిగగానే చౌ ఎన్ లై అన్నట్లు చైనా ఇండియాల 360 మిలియన్ ప్రజానీకపు ఆసియా శాంతివాంఛ యీ సంప్రదింపుల్లో ప్రతిబింబం బడడమే కాకుండా నిర్మాణాత్మకంగా ఆలోచింపబడి ఉండగలదని తెలుస్తున్నది. ఈసంప్రదింపుల వాతావరణం ఇండియా జెనీవా ఒడంబడికలోని ప్రీఆంబుల్‌లో ఇదివరకే సుస్పష్టం చేయబడి ఉంది.

ఇండియా, చైనా వాణిజ్య సంప్రదింపులు

ఇరు ప్రధానుల సంప్రదింపులతో పాటుగా నేడు ఇండియా చైనాలమధ్య వాణిజ్య సంప్రదింపులుకూడా ప్రారంభమయ్యాయి. రెండు దేశాలమధ్య వ్యాపారం అభివృద్ధిచెందే సూచనలున్నాయి. ప్రాథమిక విషయాలు ముగిసిన పిమ్మట కెకింగ్‌నుండి ఒక వాణిజ్య ప్రతినిధివర్గంవచ్చి ఒడంబడిక జరుపుకొనగలదు. చైనా ప్రభుత్వం తరఫున ఇండియాలోని చైనా రాయబార కార్యాలయ వాణిజ్య వ్యవహారాల కౌన్సిలర్ టూజాయి, ద్వితీయకార్యదర్శి పీమునుంగ్, తృతీయ కార్యదర్శి బినూలేన్ మిన్‌లు భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమలశాఖ అధికారులతో చర్చలు జరిపారు. సాధారణంగా చైనా నుండి ఆహారధాన్యాలు, సిల్కు, రసాయన ద్రవ్యాలు, మందులు తెప్పించుకోడం; మిరియాలు, పొగాకు, జనపనార వస్తువులు లక్క ఎగుమతి చేయడము జరుగగలదు. 1951-52, 52-53, 53-54 సంవత్సరాల్లో వరుసన ఇండియా దిగుమతులు 15.39 కోట్లు, 13.03 కోట్లు, 99 లక్షలు ఎగుమతులు 1.76 కోట్లు, 41 లక్షలు, 80 లక్షలుగా ఉన్నాయి.

నెహ్రూచే సంప్రదింపులవల్ల ఆసియాలో కలోనియలిజం రూపుమాసిపోవడానికి ఉద్యమం ప్రారంభంకాగలదని ఆశిస్తూ ప్రపంచ శాంతి స్థాపనకు ఉభయదేశాలమధ్య సౌమనస్యం అధికం కావాలని వాంచిస్తూ పశ్చిమ బెంగాల్‌లోని ఇండోచైనా సౌహార్ద సంఘ అధ్యక్షుడు నిర్మలనంద్ర భట్టాచార్య నేడు ఇరుప్రధానులకు తంతిపంపాడు.

పాకిస్థాన్‌లో అమెరికా సైనిక సంధి అనంతరం మారిన అంతర్జాతీయ రాజకీయ వాతావరణంలో ఇండియా చైనా ప్రధానుల సంప్రదింపులు ప్రాముఖ్యాన్ని వహించగలవని చౌ ఎన్ లై ఆగమనాన్ని ఆహ్వానిస్తూ హిందూ మహాసభా నాయకుడు డా॥ ఎస్. పి. ఖరే అన్నారు. ఉభయదేశాల మధ్య అధిక సౌహార్దాన్ని ఆయనఆశించారు.

ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై బెంగుళూరునుండి ఢిల్లీవెళ్ళుతున్న సర్దార్ పణ్ణిక్కర్ ఉభయ ప్రధానుల చర్చలు ప్రపంచ రాజకీయాలకు ప్రధానమైనవని అన్నారు.

రాష్ట్రపతి ఆహ్వానానికి అమెరికన్ ఉద్యోగుల అనంగీకారం

చైనా ప్రధాని చౌ ఎన్ లై గౌరవార్థం యీ సాయింత్రం రాష్ట్రపతి భవన్‌లో డా॥ రాజేంద్రప్రసాద్ ఏర్పాటుచేసిన విందునకు పంపబడిన ఆహ్వానాన్ని ఢిల్లీలోనిఅమెరికా రాయబార కార్యాలయోద్యోగులు నిరాకరించారు. అమెరికా రాయబారిఅల్లెన్ కాశ్మీర్‌లో ఉన్నాడు. ఛార్జిడిఅఫైర్స్ తదితర ఉద్యోగులు రాష్ట్రపతి ఆహ్వానాన్ని తోసిపుచ్చారు. ఇలాజరగడం చాలా అరుదు.

ఈ అనంగీకారం రాష్ట్రపతిని అగౌరవపరచినట్లుభావించరాదనీచైనా ప్రభుత్వాన్ని అమెరికా గుర్తించలేదు గనుక యీ ఆహ్వానం అంగీకరింపబడలేదనీ ఆ ఉద్యోగులు వివరించారు. పెకింగ్ టోకియోలమధ్యశాంతిసంధిపై సంతకాలు జరుగనందున జపాన్ రాయబారికూడా విందుకు హాజరు కాలేదు. ఈ రెండు దేశాలవారు తప్ప చైనాను గుర్తించని యితర దేశాల వారంతా నేడు విందుకు హాజరయ్యారు.

చర్చిల్- ఐసెన్‌హోవర్ చర్చలు ప్రారంభం

వాషింగ్టన్, జూన్ 25

బ్రిటిష్ ప్రధాని చర్చిల్, అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హెవర్ల మధ్య సంప్రదింపులు నేడు వాషింగ్టన్‌లో ప్రారంభమయ్యాయి.

బ్రిటిష్ ప్రధానిచర్చిల్, విదేశాంగ మంత్రి ఆంథోనీ యీడెన్‌లు నేడు జి. ఎం. టి 12-25 గంటకు జైట్ హౌస్‌కు చేరుకోగానే వారి కొరకై వేచిఉన్న ఐసెన్‌హెవర్ దంపతులు సహర్షంగా వారిని ఆహ్వానించారు. చర్చిల్ - ఐసెన్‌హెవర్‌లు సుహృద్భావ పూర్వకంగా కరచాలనం చేశారు. వార్తాపత్రికల ఫోటో గ్రాఫర్లు, టెలివిజన్, న్యూస్‌రీల్ వారుచుట్టు చేరడంవల్ల యీ కరచాలనాల సంఖ్య ఎక్కువ కావలసివచ్చింది.

విమానాశ్రయంలో చర్చిల్, యీడెన్‌లను అమెరికా ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, [illegible] ఫోస్టర్ డల్లస్ [illegible] కాబినెట్లు [illegible] కూడా హాజరయ్యారు. [illegible] నులు ఒకకారులో యీడెన్ డల్లస్‌లు మరోకారులో జైట్‌హౌస్ చేరారు.

వెంటనే చర్చిల్ ఐక్ చర్చలు ప్రారంభమయ్యాయి. ఐసెన్‌హెవర్ చర్చిల్ యీడెన్‌లకు విందునిచ్చాడు. నేటి చర్చలు లాంఛనప్రాయంగా ప్రయివేటుగాజరిగాయి. చర్చిల్ వైట్ హౌస్ రెండో అంతస్తులోని రోజ్ అపార్టుమెంటులో బసచేశారు. రూజ్వెల్టు అధ్యక్షుడుగా ఉండగా 1941 లో మొదటిసారి చర్చిల్ వాషింగ్టన్ వచ్చినప్పు"నుండి ఇప్పటికి 5 సార్లుగా ఆతడు డిపార్టుమెంటులోనే బస చేశాడు.

పంచమ వనమహోత్సవం

జూలై 1 నుండి జరుపవలసిందిగా కేంద్ర వ్యవసాయమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 25

కేంద్ర వ్యవసాయశాఖా మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ నేడు రాష్ట్ర గవర్నర్లు, రాజప్రముఖులు, వివిధశాఖల అధిపతుల సుద్దేశించి ఒక ప్రకటన కావిస్తూ పంచమ వనమహోత్సవాన్ని జూలై 1 నుండి ప్రారంభమయ్యే వారంలో జరుపవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ మున్షీ ప్రారంభించిన యీ వనమహోత్సవ కార్యక్రమం జాతీయ జీవనంలో పడుగుపేకవలె అల్లుకుపోయే వరకూ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహింపబడవలసిన అవసరముందని ఆయనఅభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రిని బెదిరించిన మాజీ ఉద్యోగి

మద్రాసు పోలీసుల అరెస్టు

మద్రాసు, జూన్ 25

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ కారుకు అడ్డంగా పడుకుంటానని ఆవసరమైతే దౌర్జన్యం కూడా చేస్తానని లేఖ వ్రాసిన ఒక మాజీ సెక్రటేరియట్ ఉద్యోగిని పోలీసులు అరెస్టుచేసి ప్రెసిడెన్సీ కస్టడీలో ఉంచారు. ఆతడు గ్రాట్యూటీ కోసం ముఖ్యమంత్రితో అనేకసార్లు కలిసి మాట్లాడి విఫలుడైనందున ఇలా తన కార్యక్రమాన్ని ఒక లేఖ ద్వారా తెలిపి అరెస్టుకు పాల్పడ్డాడు.

అరెస్టయినవ్యక్తి సెక్రటేరియట్‌లో అప్పర్ డివిజన్ క్లర్కుగా పని చేశాడు. 1948లో ఎస్. జి. ఓల నమ్మెనందర్భంలో ఉద్యోగానికి రాజీనామా పెట్టాడు. సెక్రటేరియట్ ఎస్. జి. ఓ సంస్థ కార్యకర్త కూడా.

హోటల్ అమ్మకంపన్ను తగ్గింపు

హైద్రాబాద్, జూన్ 25

ఏడాది అమ్మకం 25 వేల రూపాయలకు లోబడిన హోటళ్ళనుండి వసూలుచేయబడే అమ్మకం పన్నును హైద్రాబాద్ ప్రభుత్వం ప్రతిశత 20 వంతులు తగ్గించింది.

సిలోన్ భారతీయ సమస్య కిష్టస్థితి

'పౌరస్వత్వ విహీనుల' అగచాట్లు

కొలంబో, జూన్ 25

ఇండియా సిలోన్‌ల మధ్య అక్రమ వలసల సమస్య క్లిష్టస్థితిలో పడింది. పౌరస్వత్వ విహీనులైనవారికి సిలోన్ ప్రభుత్వం ఉద్యోగులు, రేషన్ కార్డులు ఇవ్వ నిరాకరిస్తున్నందున వారందరూ ఇండియాకుచేరుకోడానికి ప్రయత్నించగలరని ఇండియా ప్రభుత్వం తనఆనుమానాన్ని వ్యక్తపరిచింది. ఇలా జరుగరాదని ఇండియా ప్రభుత్వం సిలోన్ ప్రభుత్వానికి తెలియబరిచింది. ఇండియానుండి సిలోన్‌కు అక్రమ వలసలు చాలా తగ్గిపోయిందనీ ఇంకా తీవ్ర చర్యలు సిలోన్‌తీసుకోదలిస్తేఇండియా ఏమీ చెప్పజాలదు నీ అక్కడివారిని ఇండియాకు తరిమివేయజాస్తేమాత్రం అది అంతర్జాతీయ సమస్యగా పరిణమిస్తుందని మాత్రం హెచ్చరిక చేయబడింది.

ఇటీవల భారత హైకమీషనర్ శ్రీ పి. సి. దేశాయ్ సిలోన్ ప్రధాని సర్ జాన్ కొటేలావాలాకు లేఖ వ్రాస్తూ పౌరస్వత్వంకొరకు దరఖాస్తులు పెట్టుకుంటే వాటినిఆమోదించనీయకపోవడానికి ప్రభుత్వేతర శక్తులు కొన్ని పని చేశాయనీ పౌరస్వత్వవిహీనులు తాము సిలోన్‌లోనే స్థిరపడ నిశ్చయించుకున్నారనీ తెలిపాడు. పౌరస్వత్వవిహీనులు భారతపౌరులు కావడానికి తగు ఋజువులను ఇండియా ప్రభుత్వానికి చూపాలి కావున తక్షణమే వారిని భారత పౌరులుగా సిలోన్ పరిగణించడం పనికిరాదని కూడా ఆయన వ్రాశాడు. సర్ కొటేలావాలా రెండేళ్ళలోపల రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి కావించేందుకు చూస్తామని సమాధానం వ్రాశాడు. ఇదివరలో ఢిల్లీ సేనా బాయకే 4 లక్షల మందికి పౌరస్వత్వం లభిస్తుందని చేసినప్రకటనకు తాను కట్టుబడి ఉండనక్కర లేదనీ అడుదుపాటుగానైనా ఉండవచ్చునని కూడా కొటేలావాలా అన్నారు.

కమ్యూనిజం

పోలిష్ కేడెట్ అభిప్రాయం

లైపే (ఫార్మోజా) జూన్ 25

పోలిష్ వాణిజ్య నౌకలలో పని చేసేవారిలో సూటికి 90 వంతులమంది వార్సాలోని కమ్యూనిస్టుప్రభుత్వానికి వ్యతిరేకులని ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఒక పోలిష్ నౌక కేడెట్ చెప్పాడు. ఇతడి పేరు కేడెట్ లియోనార్డు వాసోస్కి. పోలెండులోని తన కుటుంబాలపైన కమ్యూనిస్టుప్రభుత్వం ప్రతీకార చర్యలుతీసుంటుందనే భయమేకనక లేకపోయినట్లయితే ప్రతి పదిమంది పోలిష్ నావికులలోను 9 మంది స్వతంత్ర రాజ్యాల శరణులుకోరి ఉండేవారు అనికూడా ఇతడన్నాడు. ఇదివరకు తనతో పనిచేసిన 11 మందితోపాటు వాసోస్కి కూడా ఫార్మోజాను పరిపాలిస్తున్న నేషనల్ చైనాప్రభుత్వాన్ని రాజకీయాశ్రయంకోరాడు. ఆత్మస్వాతంత్ర్యాన్ని కాంక్షించడంవల్లనైతేనేమి, కారాగారవాసభయం లేకుండా చూసుకోదలవడంవల్లనైతేనేమి, ఇంటా, బయటా కూడా గూఢచారిచర్యలకు లోనుగాకుండా తప్పించుకోజూడడంవల్లనైతేనేమి, భగవంతునిగురించి, చరిత్రను గురించి ప్రజాస్వామ్యాన్ని గురించి బాగా బోధించగల పాఠశాలలకుతమ పిల్లలను పంపేహక్కును కోరడంవల్లనైతేనేమి తాను కమ్యూనిజాన్ని విడిచి పుచ్చాడని ఇతడు తెలియజేశాడు.

29 గంటలు ఎగిరిన విమానం

ఒబుహా, జూన్ 25

అమెరికా విమానదళానికి చెందిన బి-47 అనే జెట్ విమానం 29 గంటల సేపు నిర్విరామంగా ఎగిరి కొత్తగా రికార్డుచేసింది. ఇది ఫ్లోరిడాలోబయలుదేరి, గాలిలో ఎగురుతూనే ఇంధనాలు పోసుకొని 12,000 మైళ్ళు ప్రయాణం చేసి మరుచటిదినం తిరిగివచ్చింది.

ప్రతినిధివర్గం

పింగ్ వాయు

సాంఘిక సంఘ

మావేశానికి

కొత్తఢిల్లీ, జూన్ 25

జూన్ 29వతేదీన జెనీవాలో ప్రారంభం కానున్న ఐక్యరాజ్య సాంఘిక సంఘ 18తనమావేశానికి ఇండియాప్రభుత్వం తరఫున ఈ క్రింద ప్రతినిధివర్గం హాజరౌతుంది.

ప్రతినిధి, ప్రతినిధి వర్గ నాయకుడు గృహనిర్మాణ, సప్లయిశాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రత్యామ్నాయ ప్రతినిధులు: చెకోస్లొవాకియాలోని భారతీయ రాయబారి శ్రీ భర్గవీర, రోమ్‌లోని భారతీయ రాయబార కార్యాలయం కాలూకు వాణిజ్య సలహాదారు శ్రీ ఎస్. ఎస్. బాజ్పాయి, జెనీవాలోని కౌన్సిల్‌జనరల్ శ్రీ ఎస్. సేన్, వాణిజ్య శాఖ ఎగుమతి దిగుమతుల డిప్యూటీ చీఫ్ కంట్రోలరు శ్రీ వి. సి. విజయరాఘవన్ కార్యదర్శి సలహాదారు జెనీవాలోని వైస్ కౌన్సిల్ శ్రీ ఎస్. డబ్ల్యు. జహాన్.

అస్సాంబ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

న్యూఢిల్లీ, జూన్ 25

డిబ్రూగర్‌లోని అస్సాం బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అనే సంస్థకు 1949 బ్యాంకింగ్ కంపెనీల శాసనంలోని 22వ సెక్షన్‌లోని (2)వ సబ్ సెక్షనుయొక్క మొదటి నిబంధన ప్రకారం బ్యాంక్‌లో వ్యాపారం సాగించడానికి లైసెన్సును నిరాకరించినట్లు రిజర్వుబ్యాంకుఆఫ్ ఇండియా ఆనంద్‌కు నోటీసుజారీచేసింది. అదే శాసనంలోని సెక్షను 5 (1) ప్రకారం డబ్బు డిపాజిట్లు తీసుకొనరాదని తెలియపరచబడింది.

సెంట్రల్ రైల్వే స్పెషల్ నోటీసు

1954 జనవరి 1వ తేదీ నుండి అమిర్‌తసర్-క్షేత్ర జంక్షన్, థిర్‌పూర్ మరియు థానేశర్ సిటీ స్టేషనులకు మెడికల్ ప్రాక్టిషనర్, మెడికల్ ఆఫీసర్, మెడికల్ లేక శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నుండి కలరా ఇంజక్షను సర్టిఫికేట్లు పొందినవారికి మాత్రమే 1954 జూన్ 30వ తేదీ వరకు టికెట్లు యిచ్చుట అనులులో యుండును. డివిన్స్ శాఖలోనివారు డ్యూటీమీద పోవుచున్నను మరియు 3 నెలల వయస్సులోపు పిల్లలకు సు ఈ నిబంధన వర్తించదు.

గోలకొండపత్రిక

జయ సం॥ జ్యేష్ఠ॥ బ॥ ౧౧ శనివారం

పి. సి. సి. అధ్యక్షత

హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు రాజీనామా ఇవ్వడంతో నూతనాధ్యక్షుని ఎన్నిక అవసరము ఏర్పడినది. ఈ వ్యవహారాన్ని సవ్యంగా పరిష్కరించవలెనను ఉద్దేశంతో ముందుగానే పి. సి. సి. అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట సమంజసంగా ఉండగలదని శ్రీ రంగారెడ్డిగారు సూచిస్తూ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి అగు మల్లప్ప కౌలూరును ఎన్నుకొనడం బాగుండగలదని పేర్కొన్నారు. వీరి సూచన నేడు సమంజసమైనదని ఇంతవరకు పి. సి. సి. అధ్యక్షత కర్నాటకులకు లభింపనందున ఈ తడవ మల్లప్పకౌలూరును ఎన్నుకొనడం తగునని కాంగ్రెస్ వర్గములే కాక ఇతరులుగూడా ప్రశంసించినారు.

వాస్తవముగా పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవముగా జరుగుట అభిలషణీయము. కాని ఈ స్థానమునకు మొత్తము ముగ్గురు నామినేషన్లను దాఖల్ చేసినారు. ఈ ముగ్గురిలో పి. సి. సి. తెలంగాణా సొంత ప్రతినిధులు ఎవరూ లేకపోవడం రంగారెడ్డిగారి అభిప్రాయాన్ని ఈ ప్రాంతము వారు బలపరుస్తున్నారనుటకు నిదర్శనముగా పేర్కొనవచ్చును. ఈ పోటీ ఏమయినా కర్ణాటక మహారాష్ట్ర ప్రతినిధులమధ్య జరుగుచున్నది. అధ్యక్షస్థానమునకు పోటీ చేస్తున్నవారిలో ఒకరగు వెంకటరావు జాధవ్ గారుతమ నామినేషను ఉపసంహరించుకొనియున్నారు. ఇకపోగా పోటీ ప్రధానముగా మల్లప్ప కౌలూర్ మరియు చౌహాన్‌లమధ్య జరుగగలదు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీయొక్క 180 సభ్యులలో తెలంగాణా ప్రతినిధులు 107 మంది కలరు. వీరిలో అధిక సంఖ్యాకులు మరియు కర్నాటక ప్రతినిధులు మల్లప్ప కౌలూర్ గారినే బలపరచగలరు. కావున నిస్సందేహముగా వారే ఎన్నుకొనబడగలరని పేర్కొనవచ్చును. ఇప్పటికి గూడా పోటీలేకుండానే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికను జరిపించవలెనని అగ్రనాయకులు వ్రాస్తున్నారు. కావున వారి కృషి ఫలించి ఆ విధముగానే ఈ అధ్యక్ష వరణము పూర్తి కావలెను. ఈ నూతనాధ్యక్షుని కాలపరిమితి ఆరు నెలలదే అయిఉన్నందున దీనికై ఎక్కువ రభస జరుగడము కోరదగినది కాదు.

శ్రీ రంగారెడ్డిగారు కాంగ్రెస్ అధ్యక్షతను వదలి మంత్రివర్గమును ఉంచుకొన్నందుకు మంత్రివర్గము పైననే వారికి అధిక మోజు కలదని ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థ అధ్యక్షులుగా ఉండి సంస్థను ఎక్కువ పటిష్ఠముచేసి ప్రభుత్వమునకు బలము చేకూర్చవలసి ఉండిరని పలువురు విమర్శించుట జరిగినది. కాని ఈ విమర్శలు దూరదృష్టి లోపమును మాత్రమే సూచించినవని రుజువు అగుచున్నవి. రెడ్డిగారు మంత్రిత్వమును వదలుకొన్న, మంత్రివర్గ పునర్నిర్మాణసమస్య పి. సి. సి. అధ్యక్ష సమస్యకన్నా ఎక్కువ క్లిష్టమై మంత్రిమండలి పటిష్ఠతకు, కాంగ్రెస్ సంస్థకు లాభము కలుగకపోయెడిది. శ్రీవారు కాంగ్రెస్ వర్గాలలో ఐక్యతకై అధిక కృషిచేసి చాలా మేర వరకు విజయమును చూరగొన్నను, ఇప్పుడు అధ్యక్ష స్థానమునకై జరుగుచున్న పోటీలు, పొరుపులు పూర్తిగా సమసిపోలేదని స్పష్టము చేయుచున్నది.

పి. సి. సి. కి శ్రీ రెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నందువల్ల స్వయంప్రతిభవల్ల నయిలేనేమి లేక మంత్రిత్వముతో పాటు ఈ బాధ్యతను నిర్వహించుటవల్ల నయిలేనేమి ప్రభుత్వము మరియు కాంగ్రెస్ సంస్థలమధ్య సాన్నిహిత్యము అధికమయి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో పొరుపులు నశించినవి. ఇప్పుడు నూతనముగా అధ్యక్షస్థానాన్ని ఎవరు చేపట్టినను రంగారెడ్డిగారికి వలెనే వీరికి మంత్రిమండలి పూర్తి సహకారమును ఇవ్వవలసి ఉన్నది. పి. సి. సి. అధ్యక్షులన్న అటు ప్రభుత్వమునకు ఇటు ప్రజలకు మధ్య సంధానకర్తగా వ్యవహరింపవలసి ఉండును. కావున నూతనాధ్యక్షులు తమ బాధ్యతల సక్రమముగా నిర్వహించుటకు ప్రభుత్వ సహకారము అత్యవసరము. రంగారెడ్డిగారు మంత్రివర్గములో ఉంటూ కాంగ్రెస్ సంస్థను పటిష్ఠంచేయుట తదితర విషయములలో నూతన అధ్యక్షునికి సంపూర్ణ సహాయ సహకారముల నిచ్చెదనని ప్రకటించినారు. వీరి వర్గమునకు పి. సి. సి. లో అధిక మెజారిటీ కలదు. కావున వీరు బలపరుస్తున్న మల్లప్ప కౌలూరు ఎన్నికవల్ల కాంగ్రెస్ సంస్థ మరియు ప్రభుత్వ వ్యవహారాలు ప్రస్తుతంవలెనే సవ్యంగా కొనసాగగలవని విశ్వసింపవచ్చును.

కార్మికులజీవన వ్యయప్రమాణం

న్యూఢిల్లీ, జూన్ 25

1954 ఏప్రిల్ నెలలోఇండియాలోని 14 పారిశ్రామిక పట్టణాలలో కార్మికులజీవనవ్యయప్రమాణం 14 పాయింట్లు పెరిగినదని కార్మిక సమాచార కార్యాలయంవారు ప్రకటించారు. అస్సాం, బీహార్, భోపాల్, కూర్గు, మధ్యభారత్, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోని ఆ 14 పట్టణాలలోను పై పెరుగుదల ఏర్పడింది. ఒక పట్టణములోమాత్రము పెరుగుదలలేకపోయినా, మద్రాసులోని తోటలప్రాంతాలలో కొన్ని పాయింట్లుతగ్గినా, మొత్తంమీద ఎక్కువ చోట్ల పెరుగుదల ఏర్పడింది.

పాకిస్తాన్‌కు సైనిక సహాయం

పాకిస్థాన్‌లోని యు. ఎస్. రాయబారి ప్రకటన

వాషింగ్టన్, జూన్ 24

పాకిస్థాన్‌లోని అమెరికా రాయబారి హెరాల్డ్ హిల్‌డైత్ పాకిస్థాన్ స్వేచ్ఛా ప్రపంచానికి సమర్థవంతంగా తోడ్పడగలదని ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో మాట్లాడిన అనంతరం పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

పాకిస్థాన్‌కు ఇవ్వనున్న సైనిక సహాయాన్ని గూర్చి విలేఖరులు వేసిన ప్రశ్నలకు ఇతడు సమాధానమివ్వనిరాకరించాడు.

పాకిస్థాన్‌కు ఇచ్చే సైనికసహాయం మనకుగల అభిప్రాయాలలాంటి ఉద్దేశాల పరిపూర్తికి తోడ్పడగలదని అన్నాడు. (యు. పి. ఐ.)

ఆంధ్రనుండి కేరళకు బియ్యం

కేంద్ర మంత్రితో తౌనుపిళ్ళైచర్చలు

న్యూఢిల్లీ, జూన్ 23

తిరువాన్కూర్-కొచ్చిన్‌లోని ఆహార పరిస్థితినుగురించి చర్చించడానికి కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఫఖ్రీఅహ్మద్ కిద్వాయ్ ఆహ్వానంపై యిక్కడకు వచ్చియున్న తిరువాన్కూర్-కొచ్చిన్ ముఖ్యమంత్రి శ్రీపట్టం తౌనుపిళ్ళైనున్ బాలాసేపు కిద్వాయ్‌తో చర్చించారు.

ఈచర్చల ఫలితంగా ఆంధ్రరాష్ట్రం నుండి గాని మధ్యప్రదేశ్ నుండి గాని 15000 టన్నుల బియ్యం ఈరాష్ట్రానికి సరఫరాచేయబడుతవి.

బ్రిటిష్‌మధ్య ప్రాచ్యకార్య ఆలయం

నికోసియా, జూన్ 24

బ్రిటిష్‌మధ్య ప్రాచ్య కార్యాలయాన్ని సూయెజ్ కాల్వ ప్రాంతం నుండి సైప్రస్‌కు మార్చే నిమిత్తము ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ మార్పు జరిగే తేది గుప్తంగా వుంచబడింది. ఐనప్పటికి అది ఆగస్టు మాసములో జరుగవచ్చునని భావించబడుతున్నది. యు. పి. ఐ

వెనుకబడ్డ జాతులు

ఇండియా ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

కొత్తఢిల్లీ, జూన్ 25

1954-55 వ సంవత్సరానికి ఇండియా ప్రభుత్వం షెడ్యూల్డు తరగతుల వారికి, షెడ్యూల్డు ట్రైబ్సు వారికి, ఇతర వెనుకబడ్డ జాతులవారికి ఇవ్వనున్న స్కాలర్ షిప్పుల దరఖాస్తుల ఆఖరు గడువు (క్రొత్తవాటికి, పాతవాటిని పునరుద్ధరించడానికి) 1954 ఆగస్టు 15వ తేదీవరకూ పొడుగించబడింది.

అభ్యర్థులు దరఖాస్తు ఫారములోని మొదటి భాగాన్ని పూర్తిచేసి తాము చివరిసారి చదవిన విద్యాసంస్థ అధిపతి ద్వారా పంపాలి. దరఖాస్తు ఫారములోని రెండవ భాగంలో 1954-55 సంవత్సరానికి ఏ విద్యాసంస్థలో చేర్చుకోబడేదీ, దానిని గురించిన సమాచారమున్నది. వారికి ప్రవేశం కల్గిన మూడు వాగాలలోపల రెండవ భాగాన్ని పంపవచ్చును.

దరఖాస్తు ఫారములోని ఒకటి రెండు భాగాలనుపైన ప్రకటించబడిన లోగానేపంపగల వారు పంపవచ్చును.

పత్రికలపై పరీక్ష తప్పిన బాలిక ఆగ్రహం

ఉజ్జయిని, జూన్ 24

గత మార్చిలో జరిగిన ఇంటర్మీడియెట్ ఆర్టు పరీక్షకు కూర్చున్న ఒక బాలిక తన నంబరుపత్రికలలో లేకపోయేసరికి ఆ పత్రికలనన్నిటిని సేకరించిచుట్టచుట్టి అందులో ఒక బిడు రూపాయిల నోటును పెట్టి విప్రానదిలోపారవేసింది.

ఈ చర్యకు కారణం వివరించమని కోరగా తన నంబరును కృతార్థులైన విద్యార్థులతోబాటు ప్రచురించని ఆ పత్రికా సంపాదకులకు వివేకం కలిగించుమని భగవంతుని ప్రార్థించడానికని ఆమె అన్నది! ఆ నది ఆ కట్టను దేవుని వద్దకు చేర్చుతుందని ఆయన ఈ విషయంలో తగినట్లు వ్యవహరిస్తాడని ఆ మె నమ్ముతున్నది.

5 రూపాయిల నోటును చేర్చిన కారణం అడగ్గా 'భగవంతుని రాజ్యానికి వెళ్ళడానికయ్యే పోస్టేజికి అది సరిపోగలదని ఆమెచెప్పింది.'

సాయుధ సేనలకు పాలపొడి

న్యూఢిల్లీ, జూన్ 25

సాయుధ సేనలకు చెందిన వారు ప్రతి సంవత్సరం 1,000టన్నుల పాలపొడిని, 1500 టన్నుల డబ్బా పాలను ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతానికి ఇవి విదేశాలనుండిదిగుమతి చేసుకోబడుతున్నాయి.

భారతదేశ విభజనతరువాత ఒకాలోని ఫ్యాక్టరీలో రోజుకు 60వేల పౌనుల డబ్బాపాలు తయారయేవి. కాని దేశ విభజనానంతరం అదివచ్చి పాకిస్థాన్‌లోకి వెళ్ళింది. అందువల్ల సాయుధ సేనలకు కావలసిన మొత్తం ఇప్పుడు విదేశాలనుండి దిగుమతి చేసుకోబడుతున్నది.

ప్రతి సంవత్సరం ఇండియా విదేశాలనుండి 21,500టన్నుల పాలపొడి లేకడబ్బా పాలను దిగుమతిచేసుకొంటున్నది. పాలపొడిని తయారుచేసే ఫ్యాక్టరీ ఇండియాలో లేదు. ప్రయోగపరిశ్రమకుల ముందుకువచ్చి ఈ బాధ్యతను నిర్వహిస్తే మంచి ప్రయోజనముంటుంది.

నేషనల్ కేడెట్ కోర్

స్వల్పకాలిక శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, జూన్ 25

భారత దేశంలోని వివిధ ప్రాంతాలలోనుగల నేషనల్ కేడెట్‌కోర్‌దళాలలో సమత్వాన్ని సాధించడానికి నేషనల్ కేడెట్‌కోర్‌కు చెందిన సైనిక నౌకా, వైమానిక దళాలకు స్వల్పకాలిక శిక్షణ ఇవ్వబడుతున్నది. సైనిక దళానికి కాలుట్టి అనేచోట 4 వారాలపాటు శిక్షణ ఇవ్వబడింది.

విశాఖపట్నంలోను, కొచ్చిన్‌లోను, నౌకాదళంవారికికూడ స్వల్పకాలిక శిక్షణ ఇవ్వబడింది. తాంబరంలోని వైమానిక శిక్షణ కేంద్రంలో వైమానిక దళానికి శిక్షణ ఇవ్వబడుతున్నది.

నేషనల్ కేడెట్‌కోర్‌లో విద్యాశిక్షకులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు మొదలైనవారున్నారు.

అభివృద్ధి ప్రణాళికా బుణాలు

హైద్రాబాద్, జూన్ 25

అభివృద్ధి ప్రణాళిక క్రింద గ్రామసేవా కేంద్రం (శివరాంపల్లికి) ఈ క్రింద మరికొన్ని వివరాలు వచ్చాయి:

శ్రీయుతులు, తుల్‌సీరాం జీ దారు. 200/- హరిశ్చంద్ర రఘునాథ్ దాస్, రు. 101/- పి. హనుమంతరావు, (డిప్యూటీ మంత్రి) రు.100/- బన్‌సీలాల్ బద్రుక, 100/- రామ్‌రావు మాదిగ, రు.100/- వినాయక్ రావు వైద్య, (అడ్వొకేట్) రు 100/- మీర్ అక్బర్ అలీఖాన్ (బారిష్టర్) రు.100/- జస్టిస్ మాన్‌చార్ పర్‌షద్ రు,100/- బక్షీ అలీమిర్జా, (హైదరాబాద్ పబ్లిక్ స్కూలు కమీషన్ సభ్యులు) రు.100/- విజయన్ రు. 100/-

(ఎ. ఎస్ ఎస్.)

మల్లప్ప కౌలూర్, దేవీసింగ్ చౌహాన్ గారల మధ్య పోటీ

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక సంరంభం: శ్రీజాదవ్ ఉపసంహరణ

హయిద్రాబాద్, జూన్ 25

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికకు శ్రీమల్లప్ప కౌలూరు, శ్రీదేవీసింగ్ చౌహాన్, శ్రీ వెంకటరావు జాధవ్ గారల నామినేషన్‌పత్రాలనురిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ బాబాసాహెబ్ సాహనీకర్ ఆయా అభ్యర్థుల ఏజంటుల సమక్షంలో నేడు గాంధీభవనంలో స్క్రుటినీ చేశారు. అవన్నీ సక్రమంగా ఉన్నవని ఆయన పత్రికాప్రతినిధులకు చెప్పారు.

దీనితో అధ్యక్షఎన్నికలోని మొదటి రంగం పూర్తి అయింది.

నామినేషన్ల ఉపసంహరణ తేదీ జూన్2 అయినా శ్రీవెంకటరావుజాధవ్ తేదీకన్న నామినేషన్ ఉపసంహరించుకున్నారుకాగా శ్రీమల్లప్ప కౌలూరు, దేవీసింగ్ చౌహాన్‌గారల మధ్యపోటీ జరుగుతుంది.

మొత్తం ప్రతినిధుల సంఖ్య 194 (ఇందులో నామినేట్ చేయబడినవారు కూడా చేరియున్నారు.)అందు తెలంగాణ ప్రతినిధులు 106. మరాట్వాడా ప్రతినిధులు 48. కర్ణాటక ప్రతినిధులు 40 మంది ఉన్నారు. అనలు తెలంగాణ ప్రతినిధుల మొత్తంసంఖ్య 107. కాని ములుగునుండి కాలిపడిన స్థానం యింకా పూరించబడలేదు.

ఎన్నికల నియమాల ప్రకారంప్రతి అభ్యర్థిని అనుమం 10 మంది ప్రతినిధులైనా బలపరచాలి. మల్లప్ప కౌలూరు, వెంకటరావు జాధవ్‌లను చెరో పదిమంది బలపరిచారు. దేవీసింగ్‌చౌహాన్‌ను 11 గురు బలపరిచారు.

మల్లప్ప కౌలూరును బలపరిచినవారిలో ఉపమంత్రులు విరూపాక్షప్ప, భగవంతరావు గాఢె, ఎం.ఎస్. రాజలింగం, మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మాజీమంత్రి, జి. అన్నారావు, జనార్దనరావు దేశాయ్, కె.వి. నర్సింగరావు ఎస్. వెంకటస్వామి, పోలు రాజన్న, చారు రెడ్డిగారలున్నారు.

దేవీసింగ్ చౌహాన్‌ను బలపరిచినవారిలో విశ్వనాథ్‌రావు తాల్పల్లికర్, నూనవరావు వకీల్, వెంకట్రావుఅవార్డికర్, గౌరీశంకర్ బ్రహ్మచారి, ఎస్. బి. చౌహాన్, విశ్వనాథ్‌కట్టేశ్వర్ పుండలిక్‌రావు, జి.ఎస్. దేవ్, మహాలప్ప, భగవంతరావు పాటిల్, నిద్రాంగారలున్నారు.

వెంకటరావు జాధవ్‌ను బలపరిచినవారిలో మిశ్రీలాల్ పహాడే, రామగోపాల్‌నవేందర్, బాబూరావు జాధవ్, లక్ష్మీనారాయణ్ మాల్వాని, మానిక్‌చంద్ పహాడే, నాగోరావుఘటక్, వసంత్ రుగన్ సరోది, ఎస్. దీక్షిత్, శ్రీ దేశ్‌పాండే పండరినాథ్ పాటిల్ గారలున్నారు.

దీనినిబట్టి మంత్రివర్గం, తెలంగాణ కర్ణాటక ప్రతినిధులలోని అధికసంఖ్యాకులు శ్రీమల్లప్ప కౌలూరును బలపరుస్తున్నారని, మరాట్వాడాప్రతినిధులలోఅధికసంఖ్యాకులు శ్రీదేవీసింగ్‌చౌహాన్‌ను బలపరుస్తున్నారని తెలుస్తున్నది.

ఎన్నిక జూలై 10వ తేదీన జరుగుతుంది. ఫలితం అదేరోజు రాత్రి ప్రకటించబడుతుంది.

మొరిగేకుక్క తెచ్చిన ప్రమాదం

హయిద్రాబాదు, జూన్ 25

ఒక మొరిగే కుక్క నిన్న ఒక రిక్షా ధ్వంసము కావడానికి దారి తీసింది.

ఒక వ్యక్తి తను పెంచుకుంటున్న ఈ కుక్కతో బాటు నెడుతుండగా ఒక ఆవు కనబడింది. ఆ కుక్క మొరుగుతూ దానిపై ఉరుకబోయింది. ఆవు భయపడి పరిగెడుతూ రిక్షాను ఢీకొన్నది. రిక్షా విరిగిపోయింది. రిక్షాడ్రైవరు ఆ ఆవు యజమాని తనకు పరిహారం యివ్వాలన్నాడు. ఆవు యజమాని కుక్కపై తప్పుమోపాడు. ఆసమయంలో అక్కడికివచ్చిన ట్రాఫిక్ పోలీసులు ఎటూ చెప్పలేక కేసును "సమాప్తం" చేశారు.

కాందిశీకులకు సహాయం

న్యూఢిల్లీ, జూన్ 25

పశ్చిమ పాకిస్థాన్‌నుండి వచ్చి ఇండియాలోని 12 వివిధ రాష్ట్రాలలోనున్న శరణార్థి నిరాశ్రయుల పిల్లలకు లేక వారి పోషణలో వున్న పిల్లలకు సెలవరి స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వ పునరావాస మంత్రిత్వ శాఖవారు నిర్ణయించారు.

ఈ ప్రణాళిక క్రింద మొత్తం 840 స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి. జాబితా 250 ఉత్తరప్రదేశ్‌కు 140, ఢిల్లీకి 120, పెప్సూ 60, రాజస్థాన్ 40 భోపాల్ 40 అజ్మీర్ 40 మధ్య భారత్ 40 సౌరాష్ట్ర 40 మధ్యభారత్ 40 కచ్ 40 వింధ్యాణ దేశ్ 40 ఒకటవతరగతి నుంచి తన కూ విద్యార్థులకు నెలకు 10 రూపాయల చొప్పున, 7వ తరగతినుంచి స్కూలుపైనలువరకు నెలకు 15 రూపాయలచొప్పున ఇవ్వడానికి నిర్ణయించబడింది.

నేషనల్ ప్లానింగ్‌లో

హయిద్రాబాద్, జూన్ 25

ప్రముఖ వ్యాపారస్థుల, పురజనుల సమావేశం జూన్ 22న గాంధీభవన్‌లో జరిగింది. ఈ సమావేశ ముఖ్యోద్దేశము, నేషనల్ ప్లానింగ్‌అప్పులపై ఇచ్చు విరాళాల గురించి చర్చించడం. హయిదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి లిమిటెడ్, సెక్రటరీ యిచ్చిన ఒక స్టేట్‌మెంటులో తక్రిందివిధంగా ఉంది. లక్ష రూపాయలవిరాళాన్నైనా ప్రదేశ్ కాంగ్రెసుకమిటీఅడిగినప్పుడు సమావేశానికి హాజరైన మనప్రతినిధులు ఈ విషయాలను బోర్డుఆఫ్ డైరెక్టర్సు ముందుంచబడుతయనియు, దీనిపై ఫలితములు సదైనవేళకు తెలియపరచ బడగలవనియు చెప్పారు. ఎ. ఎస్. ఎస్

ప్రమాదాలకు ఇద్దరి మరణం

హయిద్రాబాదు, జూన్ 25

ప్రమాదవశాత్తు సంభవించిన రెండుమరణాలు నిన్న 8 గంటల గడువులో సంభవించాయి.

చిక్కడ్‌పల్లిలో గత సాయంత్రం ఒక సర్వీసు లారీ ముసరమ్ను అనే నాలుగేండ్ల బాలికమీదుగాపోయింది.

గత రాత్రి10-30 గంటలకుముల్తాన్ బజారు ఆసుపత్రికి ఎదురుగా ఆర్. టి. డి. బస్ లో ప్రయాణము చేస్తున్న ఒక వడ్రంగి బస్‌నుండి క్రిందికి ఉరికి చక్రాలక్రింద పడిపోయాడు.

వీరిద్దరి మరణవార్తలు చేరిన వెంటనే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రహమత్‌ఖాన్ సబ్‌ఇన్స్పెక్టర్ సంగయ్యలొకలసి దర్యాప్తు ప్రారంభించారు.

బాలుని అదృశ్యం

హయిద్రాబాద్, జూన్ 25

ఆల్ సెయింట్సు హైస్కూలు ప్రాథమిక విభాగానికిచెందిన కేసర రెడ్డిఅనే 4 సంవత్సరాల విద్యార్థి యిప్పుడు కనిపించడంలేదు.

ఈ బాలుడు తెలుగు మాట్లాడగలడు, అర్థముచేసుకోగలడు. అదృశ్యమయ్యేముందు ఆబాలుడు తెల్లఅంగీ, రంగునిక్కరు తొడుక్కొనిఉన్నాడు.

సిగరెట్ పొగాకు పరిశోధన కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 25

మైసూరు రాష్ట్రంలో సిగరెట్టు పొగాకు పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పడానికి, పొగాకు తుంపులనుంచి నికోటిన్‌ను విడదీయడానికి యంత్రపరికరాలను ఏర్పాటు చేయడానికి మద్రాసులో జూలై 10వ తారీఖున జరిగే భారతీయ కేంద్రపొగాకు సంఘ సమావేశములో చర్చలు జరుగుతాయి.

కేంద్రప్రభుత్వ ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖ అడిషనల్ సెక్రటరీ శ్రీ కె. ఆర్. దామ్లే ఆ సమావేశానికి అధ్యక్షతవహిస్తారు. ఆ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ వ్యవహారాలమీగురించికూడా చర్చలుజరుగుతాయి.

పార్లమెంటుసభ్యులు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, పొగాకుతయారీదారులు, వ్యాపారులు ఆసమావేశంలో పాల్గొంటారు. జూలై 8, 9, తేదీలలో వివిధ ఉపసంఘాల సమావేశాలు జరుగుతాయి.

గ్రామ వార్తలు

రైతు, కూలీల ప్రతినిధుల సమావేశం

ఉస్మానాబాద్, జూన్ 25

కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు మరాఠ్వాడా రైతు, కూలీపార్టీ ప్రతినిధులు పాతూరులో మొన్ననే సమావేశమైనారు. రైతుల వుద్యమాన్ని నరైన పంథాలో నడిపించటానికి, దానినివిస్తరింపచేయటానికి తీసుకోదగు చర్యలను గురించి చర్చించారు. సేట్‌కారినభ, కిసాన్ సభలను కలిపి ఒకే కిసాన్ సభను త్వరలో ఏర్పాటుచేయాలన్న తీర్మానానికి సమ్మతించారు. రైతు, కూలీల తరపున వుద్యమాన్ని సాగిస్తున్న కమ్యూనిస్టుపార్టీల సహకారాన్ని పొందేందుకు తగ్గ ప్రయత్నించాలని కూడా యిక్కడ తీర్మానించబడింది.

ఈసభా సమావేశాలు విషయాలపైన, మరికొన్ని సాధారణ విషయాలపైన సూచనలు చేయడం జరిగింది.

ఎన్నుకొనిన సభ్యులతో తరచు ప్రజాభిప్రాయాలతో సమావేశాలు జరుపబడాలని కూడా తీర్మానించబడింది.

[ఎ.ఎన్.ఎస్.]

నీళ్ళపంపు మూసివేత

(ఓ. వి.)

వరంగల్, జూన్ 25

ఈ మధ్య వరంగల్‌లో పిన్నాపురి వీధియందు ఒకపాలకారు ధర్నార్థంగా ఒక నీళ్ళపంపు కట్టించినారు. దానిని రెండునెలలు దాటకముందే మునిసిపాలిటీవారుబందుచేయించినారు. అపంపువద్దకు యెంతోమంది నీళ్ళకొరకువచ్చుచుండురు. పలుపురుబీదవారు దానిని మూసివేయవద్దని కోరినారు. కాని మునిసిపాలిటీ అధికారులు వినక మూసివేసినారు. నత్రాలుకట్టించేవారు, త్రాగుటకు బావులుతీయించే వారు [illegible] కట్టనివి పడగొట్టించే వారు [illegible] అనుచు. యీ నాటికి డజనుగురున్నవి.

గోడకూలి బాలుని మరణము

గుల్బర్గా, జూన్ 24

అబ్దుల్‌రహిమాన్ అను ఒకబాలుడు ఒక గోడ క్రింద పడి చని పోయాడు.

ఈ బాలుడు గుల్బర్గాలోని ఖునీ ఆల్వా అనే ప్రాంతమునుండి వస్తుండగా బీటలు వారిన ఒక గోడ కూలి అతని పై బడింది. ఈ బాలుడు గోలపెట్టగా చుట్టుపక్కలనారువచ్చి మట్టి తీసివేసేసరికి ఆ బాలుని ప్రాణము పోయినది. ఆ బాలుని వయస్సు 11 సంవత్సరాలు.

రాజయోగి వర్ధంతి

శాయంపేట జూన్ 25

16-6-1954 తేదీన బానన్నరాజయగారి గృహమందు అడ్డగట్ల రాఘవయోగ్య రాజయోగివర్ధంతికై 300 ప్రజలు విచ్చేసినారు. 6 గం॥ సాయంత్రము మొదలుకొని తెల్లవారు 5 గంటలవరకు పూజా భజనలు జరిగినవి.

ఆహారధాన్యాల ధరల తగ్గుదల

ఔరంగాబాద్ జిల్లాలో

ఔరంగాబాద్, జూన్ 24

ఔరంగాబాద్ జిల్లా కలక్టర్ ఎస్.కె.నిస్సా ఇటీవల ఒకపత్రికాసమావేశంలో ఈజిల్లాయందు వర్షాకాల ఆగమనముతో ధాన్యపు గింజల ధరలు తగ్గినవని తెలిపినారు. పూర్వంజొన్నలు రు. 28 పల్లాపొట్టున అమ్మబడుతుండెడివి. ఇప్పుడు రు. 27 పల్లాపొట్టున అమ్మబడుచున్నది. ఇదేవిధంగా గోధుమ ధరగూడా తగ్గినది. బియ్యంధరగూడా తగ్గినది. ఈజిల్లాయొక్క అన్ని తాలూకాలలో విత్తనాలు చల్లబడుతున్నవి.

[యు.పి.వి.]

అభివృద్ధిప్రణాళికలు

గుల్బర్గా, జూన్ 24

మిస్టర్ వరదరాజ అయ్యంగార్ అధ్యక్షతలో [కలెక్టర్] సోమవారం నాడు గుల్బర్గాజిల్లా అభివృద్ధులకమిటి సమావేశం యిక్కడ ఏర్పాటుచేయబడింది. 1954-55లో చేయదగు అభివృద్ధుల గురించి నిర్ధారించబడినది.

స్థానిక ఇంజనీరు ఒక నిర్ణయ పట్టికను సమర్పించారు. అభివృద్ధిలోనున్న కార్యక్రమాల వివరాలు, 1954-55 లో జరుపదగు పనులు యిందులో సూచించబడియున్నవి.

స్థానిక అభివృద్ధిపనులు అప్పుడే మొదలుపెట్టబడినవి. మగర్‌సుండగి, మగర్‌గి, నాగుర, మొదలైన గ్రామాలలో పాఠశాల భవనాలు నిర్మించబడ్డాయి. ఇవి గుల్బర్గా తాలూకాలోనివి. యాద్‌గిరి తాలూకాలో 2 పాఠశాల భవనాలు, కొడంగల్ తాలూకాలో రెండును, మరికొన్ని ముఖ్యకేంద్రాలలో అనేక పాఠశాలా భవనాలు నిర్మించబడనున్నవి. వీటికి నిర్మాణఖర్చు రు. 3,18,025/- దాకా వుండగలవని అంచనా. ఇవిరాష్ట్రప్రభుత్వాలు, జిల్లా స్థానిక బోర్డులు, మరియు గ్రామస్థులచే విరాళాలుగాయివ్వబడుతవి.

[ఎ.ఎన్.ఎస్.]

పోలీసులకు అదనపు ట్రెయినింగు

సబిస్పెక్టర్లకు పట్టభద్రులు కానిస్టేబిల్స్‌కు మెట్రిక్యులేట్ల రిక్రూటు

ఔరంగాబాద్, జూన్ 24

దర్యాప్తులు ప్రారంభించడానికి పోలీసు వారికి అదనపు ట్రెయినింగు యివ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఒక ప్రణాళికను కలిగియున్నదని తెలుస్తున్నది.

సబిస్పెక్టర్లకు పట్టభద్రులను, కాన్‌స్టేబిల్స్‌కు మెట్రిక్యులేట్లను చేర్చుకోడానికి ప్రభుత్వం సంకల్పించిందని తెలుస్తున్నది. ఆలాంటివారికి పట్టభద్రత మరియు అక్షరాస్య అలవెన్సులుయివ్వబడుతవి.

పోలీసులు [illegible] అవసరాలకు సరిగా ఆదుకోడానికి రిజర్వులు చాలా తోడ్పడగలవని ప్రస్తుతం అధికారులను, ప్రజలను వేరుచేస్తున్న అఘాతాన్ని పూడుస్తుందని చెప్పబడుతున్నది.

(ఎ.ఎన్.ఎస్.)

విశ్వకర్మ హాస్టల్

హయిద్రాబాద్, జూన్ 25

ఇప్పటివరకు సిద్ధియంబర్ బజారు కార్యాలయములో నడుపబడుచున్న విశ్వకర్మహాస్టల్‌ను స్థలసంకోచతముచే ఈసంవత్సరము శ్రీ భిషగ్ శిరోమణి హకీం వైద్య రాజకృష్ణగారి ఉద్యాన వనము బొగ్గులకుంటలోగల వారి స్వనిర్మితమయిన భవనములో యేర్పాటు జేయబడినది. విశ్వకర్మ భవనసన్నిధానము పూర్తియగువరకు విద్యార్థులసౌకర్యార్థము వారు అనుమతి యొసంగినందులకు ధన్యవాదములు.

విశ్వకర్మ విద్యార్థివసతిగృహంలో ఈసంవత్సరము నూతనముగా చేరదలుచుకొన్నవారు దిగువ విలాసమునకు ది 30-6-54 వ తేదీవరకు తమ మనవి పత్రములు అందజేయవలసియుండును.

ప్రస్తుతము విద్యార్థులకు సంపూర్ణ వసతియు మరియు వంట, భోజన పాత్రలును లైటుసౌకర్యమును సామాన్య గ్రంథాలయమును భవనపక్షమునుండి ఏర్పాటుచేయబడును.

వంట భోజనముఖర్చు మరియు తక్కిన సౌకర్యములు ప్రస్తుతమువిద్యార్థులు తామున్వంతముగా ఏర్పాటుచేసుకోవలసియుండును.

ముందుకు కొంతసహకారము ప్రభుత్వము మరియు సభ్యులద్వారాలభింపనున్నది. అప్పుడు కొన్నివిశేష సౌకర్యములు కల్పించబడును.

దొంగనాణాల తయారి

హయిద్రాబాద్, జూన్ 24

ఇక్కడి ప్రాంతానికి చెందినఅలీద్ అలీ, అహ్మద్ షరీఫ్ అను యిద్దరినిసిటీ పోలీసులు అరెస్టుచేశారు. వీరు నాలుగశాల నాణాలనుతయారుచేస్తున్నారు.

సమాచారం అందిన వెంటనే పోలీసులు నయాదాబాద్‌లోని వీరి యింటిని సోదాచేసి, కొన్ని నాల్గణాల పైసలను అవి తయారుచేయబడుతున్న సామగ్రిని పట్టుకొన్నారు.

(ఎ.ఎన్.ఎస్.)

రైతులపైవేసిన జరిమానాలు రద్దు

రెవెన్యూమంత్రివద్దకు ప్రముఖుల రాయబారం

హయిద్రాబాదు, జూన్ 25

హఖుల హయిద్రాబాదు కిసాన్ సభా సభ్యులు రెవిన్యూమంత్రి శ్రీకె. వి. రంగారెడ్డిగారికైవేవియుండి వారిని కలుసుకొని ఈ సంవత్సరం కిసానులు మామూలుకంటె 8 నుండి 10 వంతుల వరకు ఎక్కువగా పన్నులు జరిమానాలుగా భరించవలసివచ్చిందని విన్నవించుకొన్నారు. వారు ప్రభుత్వ భూములైనపోరంబోకు, బాన్‌చరాయి, ఘుట్ నంబర్ పిక్‌మిశలబ్ మొదలైనభూములను సేద్యంచేయటమే దానికి కారణమని చెప్పుకొన్నారు.

శ్రీయారులు, బద్దం యెల్లారెడ్డి, ఎమ్.పి; దేవులపల్లి వెంకటేశ్వర్రావ్, (వైస్ ప్రెసిడెంట్); ప్రసాద్; ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, ఎం.ఎల్.ఏ. లతో గూడిన ఈ సభ్యులసంఘం, రెవెన్యూ శాఖవారు ఆ కపన్నులు వసూలుచేస్తున్నారనియు, రైతులనుండి భూమిని రాబట్టుకొనడానికై ప్రయత్నిస్తున్నారనియు మంత్రిగారికి తెలియపరిచింది. కిసానులు భవిష్యత్తులో సేద్యంచేసుకొనటానికి వీలులేకుండాకూడ చేయబడింది అనికూడ వారు చెప్పారు.

పన్నులభారాన్ని తగ్గించాలనియు రైతులకుభూమి పట్టాలను గ్రాంటు చేయించాలనియుకూడ యీ సంఘము మంత్రిగారిని కోరింది.

తమ విన్నపములను మంత్రిగారు శ్రద్ధతో ఆలకించారనియు, రెవిన్యూ శాఖవారికి మూడునెలలపర్యంతం జరిమానాల వసూళ్ళుచేయటం నాయిదా వేసుకోవాలని చెప్తానన్నారనియు, వివిధ సర్క్యులర్‌లను తనఖీచేసినియు, రెవెన్యూబోర్డు అధికారాలను చూచినపిదపను, కిసానులకు భూమి పట్టాయిప్పించే ప్రయత్నం చేస్తానన్నారనియు మంత్రిగారు హామీయిచ్చినట్లు ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు "అసోసియేటెడ్ న్యూస్" విలేఖరితో అన్నారు.

ఈ ప్రతినిధులతో సంప్రదించిన వెంటనే మంత్రిగారు తగుచర్యల తీసుకోవలసినదని కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీచేశారనికూడ తెలుస్తుంది.

(ఎ. ఎన్. ఎస్.)

అధికాహారోత్పత్తి ఉద్యమము

హయిద్రాబాద్, జూన్ 25

1954 సంవత్సరం జూను మొదటివారంలో ఉష్ణోగ్రత వెంటనే దిగిపోయినది. ఉరుములు మెరుపులతో ప్రచండముగా గాలివీచింది. కాని వానలు మాత్రం కురువలేదు.

వ్యవసాయశాఖ ట్రాక్టర్ల సహాయముతో పర్భనీ, రాయచూరు, బీదరు జిల్లాలలో మూడులక్షల 60 వేల ఒక ఎకరం భూమి దున్నబడింది.

ఉన్నతరకం విత్తనాల సేకరణ, పంపిణీ యీక్రింది విధంగా ఉన్నది.

బియ్యం 14,500 మణుగులు, 170 మణుగులు జొన్నలు. సేకరణ 2774 పంపిణీ 21000 మణుగులు.

ఉన్నతరకానికిచెందిన గోధుమవిత్తనాలు పంపిణీకోసం ఉత్పత్తిచేయబడినవి. ఈ పక్షంరోజులలో 73 మణుగుల పచ్చిఎరువు విత్తనం వ్యవసాయదారులకు పంచిపెట్టబడినది. 205 టన్నుల అమోనియంసల్ఫేట్ కాక అదనంగా 151 టన్నుల ప్యాడీమిక్చరు 4 టన్నుల సూపరు ఫాస్ఫేట్‌కూడా వితరణ చేయబడినవి. పంటసంరక్షణ కార్యక్రమముక్రింద 1539 పౌనుల గంధకము సరఫరాచేయబడింది. యీ గంధకం జొన్నచేనుకు కాటుకతెగులు తగులకుండా కాపాడడానికిగాను 49248 ఎకరాలకు సరిపోతుంది.

హిస్సార్‌లోగం తగిలిన మూడు ఎకరాల వరిపంటకూడా బాగుచేయబడినది

రూ. 109-14-0 ల వెలగల కూరగాయల విత్తులు ఈపక్షంరోజులలోనే జిల్లా ఆఫీసర్లకు సరఫరాచేయబడినవి.

మెడికో-లీగల్ సొసైటీ సమావేశం

హైద్రాబాద్, జూన్ 25

హైదరాబాద్ మెడికో-లీగల్ సొసైటీ మూడవ సమావేశం జూలై 10వ తేదీన సా॥ 6-15 లకు సమావేశమౌతుంది. ఈ సమావేశం లెక్చర్ హాల్ ఉస్మానియా మెడికల్ కాలేజి (అఫ్‌జల్‌గంజ్) లో జరుగుతుంది.

"హయిదరాబాద్ రాష్ట్రంలో కూనీలు" అనే విషయమై ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ శివకుమార్ లాల్ మాట్లాడుతారు. (ఎ.ఎన్.ఎస్)

పాతకట్టడాల కూల్చివేత

హయిద్రాబాదు, జూన్ 24

వచ్చేది వానకాలం కాబట్టి నగర సరిహద్దులలో ఉన్న పాత కట్టడాలను కూలగొట్టి తగు జాగ్రత్త చర్యలు తీసుకొనడానికి హయిద్రాబాదు పురపాలక సంఘం పూనుకున్నది- వానలు మిక్కుటం కాకముందే జాగ్రత్త చర్యలు తీసుకొనడం వల్ల ఇండ్లు, మిద్దెలు కూలి ధన ప్రాణ నష్టాలకు గురికాకుండా పురజనులకు క్షేమం కలుగచేయవచ్చును- ఇందుకుగాను అసిస్టెంటు ఇంజనీరు, సెక్షను ఆఫీసర్లు వగైరాలతో ప్రత్యేక సిబ్బంది నియమించ బడినది-

ఈ సిబ్బంది నగరమంతటిలోనూ తిరిగి ప్రమాదకరమయిన కట్టడాలను పరిశీలించి అటువంటి వాటిని రికార్డు చేస్తున్నది- వానల తాకిడికి తట్టుకొనజాలక ఏ క్షణంలో నైనా కూలిపోయే ప్రమాదమున్న ఇండ్ల యజమానులకు కొంతనిర్ణీత సమయములో అట్టి ఇళ్ళను కూలగొట్టునైనా లేక మరమ్మతు చేయించుమనైనా నోటీసులు జారీచేయబడుతవి- నోటీసులను ఖాతరు చేయని పక్షములో కార్పొరేషను స్వయముగా కూలగొట్టిస్తుంది-

గత సంవత్సరం నుంచి మొత్తము 829 పాత కట్టడాల యజమానులకు నోటీసులు జారీచేయబడినవి- వాటిలో 251 కూల్చివేయబడినవి- 298 మరమ్మతు చేయబడినవి. ఈ విధంగా 559 కట్టడాల సమస్యస్థిరపడిపోయింది ఇంకా ఇటువంటివే 270 కేసులు పెండింగ్‌లో ఉన్నవి- పై ఆశయాల కోసం ప్రత్యేకంగా నియమించబడిన సిబ్బంది అన్ని వీధులు వాడలలోను పరిశీలన జరుపుతున్నది- ప్రమాదకర పరిస్థితిలో ఉన్న కట్టడాల యజమానులకు వెంటనే నోటీసులుకూడ జారీ చేయబడుతున్నవి.

యెక్కడ ఇటువంటి కట్టడాలు కనుపించినా వాటిని గురించి సరియైన సమాచారమును వెంటనే తెలియజేసి ధన, ధాన్య, ప్రాణనష్టాలకు గురికాకుండా ప్రజలను కాపాడుటకోసం సహాయపడగలరని పురజనులను పురపాలక సంఘము కోరుతున్నది.

217 యకరముల భూదానము

హైద్రాబాద్, జూన్ 24

రాజారా తాలూకాసుంది విశ్వనాథరావుగారు యా॥ (10) రఘూ భా॥ 40ఎ మార్కండెగారు 135 యకరములు) రాంచందర్‌గారు (15) యకరములు మొత్తము (205) యకరములు ఇదే విధముగ గంగాపురముఅనంతరావుశర్మగారు తమకు గల భూమిలోని నగము భాగము (8) యకరములు ఖుష్కి, (4) యకరముల తరిభూమిని, వేపూరు గ్రామం, కల్వకుర్తి తాలూకాలో దానము చేసిరి. శ్రీ అనంతరావుశర్మగారు తమ జీతాన్ని నిర్మాణ కార్యక్రమము కొరకు ధారపోసిన సేవకులు. గౌలీగూడెము జమీన్ బాలసరస్వతి గ్రంథాలయస్థాపకులలో ఒకరు.

భారతదేశపు విదేశ వాణిజ్యం

కొత్తఢిల్లీ, జూన్ 25

ఇండియాప్రభుత్వం, ఇండియాలోని ప్రయివేటు వాణిజ్య సంస్థలు 1954 మే నెలలో సముద్రమార్గాన, ఆకాశమార్గాన జరిపిన విదేశవాణిజ్యం వివరాలను కలకత్తాలోని కమర్షియల్ ఇంటెల్లిజెన్సు అండ్ స్టాటిస్టిక్స్ శాఖ వారు ప్రకటించారు.

ఆవివరాలు ఈ క్రిందఇవ్వబడ్డాయి.

వాణిజ్యం (పాకిస్థాన్ మినహాగా ఇతర సరిహద్దు దేశాలతోసహా)

ఎగుమతులు 3747 లక్షల రూపాయలు.

తిరిగిఎగుమతులు 57 లక్షల రూ.

రవాణాలో వున్న వ్యాపారం 3 లక్షల రూపాయలు.

దిగుమతులు: 4977 లక్షల రూపాయలు. రవాణాలో వున్న వాణిజ్యం 6 లక్షలు. ద్రవ్యరూపంలో మొత్తం 8781 లక్షల రూపాయలు.

బంగారం ఎగుమతులు, తిరిగి ఎగుమతులు 1 లక్షరూపాయలు.

కరెన్సీనోట్లు 20లక్షలరూపాయలు.

దిగుమతులు: కరెన్సీనోట్లు 18 లక్షల రూపాయలు.

దిగుమతి వాణిజ్యం సంఖ్యలలో కేంద్రప్రభుత్వ స్టోర్సుకుచెందినకొన్ని మినహాయించబడ్డాయి. బంగారం, వెండిలతో సహా మొత్తం ఎగుమతుల విలువ మొత్తం దిగుమతులవిలువకంటె 470 లక్షల రూపాయలు తక్కువ.

వాచ్ అండ్ వార్డ్ శాఖ ఏర్పాటు

సికింద్రాబాదు డివిజన్ అధికారులతో చర్చలు

సికింద్రాబాద్, జూన్ 24

రైల్వే ఆస్తిని గూడ్స్ షెడ్‌లోని వస్తువులను కాపాడేందుకు ప్రస్తుతం హైద్రాబాద్ రైల్వే పోలీసులు నిర్వర్తిస్తున్న డ్యూటీని ఇకపై వాచ్ అండ్ వార్డు పద్ధతిని నిర్వహించేందుకు సెంట్రల్ రైల్వే అధికారులు తలపోస్తున్నారు. ఈ పద్ధతి సెంట్రల్ రైల్వేలోని ఇతర జోన్లలో అమలులోఉంది. ఈ స్కీమును గురించి ఆలోచించడానికి సెంట్రల్ రైల్వే సెక్యూరిటీ అడ్వయిజర్ గారున్న యు. పి. మాజీ ఐ-జి-పి శ్రీ లాహిరీ నేడిక్కడికి వచ్చారు.

ఈ స్కీము ప్రకారం గూడ్సు షెడ్డులోను స్టేషన్ యార్డులోనఉన్న పోలీసులు ఉపసంహరింపబడి యీ బాధ్యతలు వాచ్ అండ్ వార్డు శాఖకు అప్పగింపబడుతాయి. రైల్వే పోలీసులు నేరాలు, వాటి విచారణ పరిశోధనల విషయంలో మాత్రమే పనిచేస్తారు.

రైల్వే ఆస్తిని ఇతర గూడ్సును కాపాడే నిమిత్తం వాచ్ అండ్ వార్డు శాఖ కింద సికింద్రాబాద్ జోన్‌లో 500 మంది వినియోగింపబడగలరని తెలుస్తున్నది.

నేడీ విషయమై పోలీసు ఐ-జి శివకుమార్‌లాల్, డి. ఐ. జి. నరసింహాచారి, రైల్వే పోలీసు సూపరింటెండెంట్ అలీఅక్బర్, సెక్యూరిటీ అడ్వయిజర్ లాహిరీ, వాచ్ అండ్ వార్డు శాఖ సూపరింటెండెంటు వారియర్ మున్నగు అధికారులమధ్య చర్యలు జరిగాయి.

హనుమాన్ వ్యాయామశాల

హయిద్రాబాద్, జూన్ 14

శ్రీ హనుమాన్ వ్యాయామశాల తరగతులు జూలై 1 వ తేదీ నుండి సాయింత్ర సమయాలలో ప్రారంభమౌతున్నది. పశ్చిమమరియు తూర్పు దేశాల వ్యాయామ పద్ధతుల గురించి యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ యివ్వబడుతుంది.

[illegible] బడుతున్నవి.

లింగాయత్ హాస్టల్

హయిద్రాబాద్, జూన్ 25

విద్యావర్ధక్ లింగాయత్ హాస్టలులో చేర్చుకొనుటకు ఆఖరు తేదీ జూలై 3.

(ఎ.ఎన్.ఎస్.)

సంపూర్ణ సూర్యగ్రహణం

వాతావరణశాఖ ప్రత్యేకకృషి

న్యూఢిల్లీ, జూన్ 25

జూన్ 30 వ తేదిన జోధ్‌పూర్ ప్రాంతంలో కనిపించే సంపూర్ణసూర్యగ్రహణం సందర్భంలో ప్రత్యేకపరిశీలనలు జరపడానికి ఇండియా ప్రభుత్వ వాతావరణ పరిశీలనశాఖవారు ప్రత్యేకఏర్పాట్లుచేస్తున్నారు. 1898 జనవరి తర్వాత ఇండియాలో సంపూర్ణసూర్యగ్రహణం కన్పించడం ఇదే మొదటిసారి. ఈ గ్రహణాన్ని న్యూఢిల్లీనుంచి ఆరోజుసాయంత్రం 6-30 గంటలకు చూడవచ్చును.

రాజస్థాన్ ఎడారి ప్రాంతములోని ఫాలోడిఅనేచిన్న గ్రామంలో శాస్త్రీయ పరిశోధనకేంద్రం ఒకటి ఏర్పాటు చేయబడింది. వాయవ్యఇండియాలోని ఇతరప్రాంతాలలోకూడ ఈ గ్రహణం కన్పించినప్పటికీ, ఫాలోడీలో సూర్యాస్తమయానికి 7 నిముషాలముందర సంపూర్ణసూర్యగ్రహణం 35 సెకండ్లపాటు పూర్తిగా కనిపిస్తుంది.

ఇండియా ప్రభుత్వ వాతావరణ పరిశోధనశాఖకుచెందిన 14 మంది ప్రవీణులు అప్పుడే ఫాలోడీకి పంపబడ్డారు. అనేకమంది శాస్త్రజ్ఞులు, ఖగోళ శాస్త్రజ్ఞులు గ్రహణసమయానికి అక్కడికి వెళ్ళుతారు. వారందిరూ జట్లుగాఏర్పడి భూమియొక్క అయస్కాంతక్షేత్రంలోకలిగే మార్పులను గురించి వాయువుయొక్క విద్యుద్వాహక శక్తినిగురించి, వాతావరణములో కలిగేమార్పులనుగురించి, మేఘాలకదిలిక, గాలివేగం మొదలైనవాటిని పరిశీలిస్తారు.

ఫాలోడీలోని ప్రభుత్వ భవనము (హైస్కూలుభవనం) పైన అతిశక్తివంతమైన దూరదర్శినియంత్రాలు, కెమేరా ఇతరఅవసరపరికరాలు ఏర్పాటుచేయబడ్డాయి.

నేటి రాత్రి నేటి రాత్రి

నాట్యరాణి

వైజయంతిమాల

జయంత్ దేశాయ్ వారి

మిస్.మాల

తారలు:

కిషోర్ కుమార్, జీవన్, బిపిన్‌గుప్త, ఆగ, మరియు శ్యామ్‌సన్ మొ॥

ప్రభాత్

హైద్రాబాదు.

మినర్వా

సికింద్రాబాదు.

ఫిలిమ్ షో రిలీజ్.

డిఫయన్స్

లో క్రొత్త దనమేమున్నది?

ఇదేమిటంటే, మీరు, ఆటోమొబైల్స్ లోని అన్ని విడిభాగములు,

టైర్లు, ట్యూబులు, ఎక్సెసర్లు, ఆయిల్స్

మున్నగునవి పొందగలరు.

ఇవి

తక్కువ ధర, సరైనసరవాణా, నమ్మదగిన పనితనములతో లభించును.

డిఫయన్స్ ఆటోమొబైల్స్

(పా॥ చందులాల్ మెహత అండ్ కో, లిమిటెడ్.

బొంబాయి- 4.

సిద్ధంబర్ బజార్, హైద్రాబాదు-వ. ఫోన్: 4780.

మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాదు. ఫోన్: 7233.

గోల్డు బార్ బహుమతి పొందుటకు కొనుడు.

2. డజనుల జరమ్స్ కట్టర్

మరియు

1. డజను క్వీన్స్ బామ్

దయచేయండి:-

పూరణ్‌చంద్ రణ్‌చోడ్‌దాస్ & సన్సు

గుల్‌జార్‌హౌజ్, హైద్రాబాదు.

9 వ సంయుక్త వారం

బసంత్ పిక్చర్స్ వారి

అలిబాబ మరియు నలుబది దొంగలు

స్టేట్ టాకీస్ దిల్షాద్ టాకీస్

నయాపూల్. హయిద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

'శోభ'

తారలు: ఉషాకిరణ్, సునంద, మంజు.

లిబర్టీ హైద్రాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రకాశ్ పిక్చర్స్ వారి కానుక.

"బాలానందం"

(తెలుగు)

చిత్ర సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-45, 6-0, 9-30 గం॥

చమియా రిలీజ్.

కావలెను.

ఈ క్రింద సూచించిన తాలూకా స్థలాలలో మా పత్రికను విక్రయించుటకు నమ్మకమైన ఏజంట్లు కావలెను. వలయువారు మా ఏజన్సీ నియమాలు తెప్పించుకొనుడు. డిపాజిటు పెట్టువారు మాత్రమే దరఖాస్తు పెట్టుకొనవలెను.

హవేలీ	అందోలు
మేడ్చెల్	కోడంగల్
ఇబ్రాహింపట్నం	జహీరాబాదు
ఆత్మకూరు	నారాయణఖేడ్
మక్తల్	మోమినాబాదు
పర్గి	ఆదిలాబాదు
కల్వకుర్తి	నిర్మల్
అచ్చంపేట	రాజారా
వాగర్‌కర్నూలు	సిర్పూరు
కొల్లాపురం	కాగ్నూరు
కొప్పల్	లక్షట్టిపేట
ఆలంపురం	ఆసిఫాబాదు
యల్లారెడ్డి	హుజూరాబాదు
బాన్సువాడ	జమ్మికుంట
బోధన్	పర్కాల
ఆర్మూరు	మొలుగు
అందోలు	పాఖాల
మెదక్	మధిర
సిద్దిపేట	ఇల్లెందు
సిరిసిల్ల	కొత్తగూడెం
సుల్తానాబాదు	మిర్యాలగూడెం
పెద్దపల్లి	హుజూరునగరం
మంథెని	

మేనేజరు,

గోలకొండ పత్రిక.



ఆంధ్రప్రభుత్వం - కమ్యూనిటీ ప్రాజక్టులు

కర్నూలు-కడప కెనాలు ప్రాంతంలో కృషి

—శ్రీ యన్. యస్. వరదాచారి, (ప్రాజెక్టు ఆఫీసర్)

కమ్యూనిటీ ప్రాజెక్టుల ప్రధానాశయం గ్రామ జీవిత పునరుద్ధరణ. ఈ పనిని గ్రామీణుల స్వయంశక్తిద్వారా సాధించబూనడం దీని లోని విశిష్టత. గ్రామీణులలో నిద్రాణమైవున్న శక్తిని మేల్కొలిపి, దానిని సక్రమసంధాలో నడిపించి, వారి అవసరాలను వారే తీర్చుకొనేట్లు చేయడానికి ముఖ్యంగా కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం యేర్పడింది!! గ్రామీణులు సాంఘిక, సాంస్కృతిక, ఆర్థికరంగాలలో తమను యెదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి పూనుకోవాలి. ఈ విషయంలో వారికి కావలసిన సాంకేతిక సలహాలు, తదితరమైన సహాయం ఒనగూర్చబడుతవి. అంతేకాని కొన్ని నిర్ణీతమైన పథకాలు వారిపై రుద్దబడవు.

గ్రామీణజీవితంలో మిళితమై అభివృద్ధిని కోరే అంశాలలో ప్రధానమైనది వ్యవసాయం. ఒక విధంగా గ్రామీణ జీవితం దీనిపై ఆధారపడివుంది. పంట హెచ్చినట్లయితే రైతు జీవితం అన్నివిధాలా బాగుపడుతుంది. అందువల్ల రైతులకువ్యవసాయాభివృద్ధి విషయంలో మార్గదర్శకత్వం లభించాలి. తమకు నచ్చి, అందుబాటులో వున్న కొత్త పద్ధతులను రైతులుఅవలంబిస్తున్నారు. ఇంకా సత్ఫలితాలు రాబాలంటే అయా పద్ధతులుసాధించగల అభివృద్ధిని ప్రత్యక్షంగా చేసిచూపెట్టాలి. కమ్యూనిటీ ప్రాజెక్టుల క్రింద పనిచేసే వుద్యోగులు యీవిషయానికి ప్రాధాన్యం యివ్వాలి.

అంటే ప్రదర్శన క్షేత్రాలను యేర్పరచి సూతనపద్ధతులలో సాగును రైతులకు చూపించాలి. దీనికి తోడు ఎగ్జిబిషన్లు; కరపత్రాలువంటి సాధనాలతో ప్రచారం కూడ జరపాలి. ఎరువు గుంటను తయారు చెయ్యడం జగ్గిరగుండె పెంటలోని సూచీదం వరకూగల వ్యవసాయం పనులన్నీ ప్రదర్శనద్వారా రైతులకు తెలుపవచ్చు. అక్షరజ్ఞానం లేకపోయినా యిటీవలసంవత్సరాలలో రైతులు వ్యవసాయానికిట్రాక్టర్లు,బుల్‌డోజర్లవంటి యంత్రాలను వుపయోగించడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఆధునిక పరికరాలను, పద్ధతులను చూసి మన రైతులు ముఖంతిప్పుకోరనడానికి యిది నిదర్శనం.

వ్యవసాయంకొనసాగాలన్నా, అనలు జీవితంనడవాలన్నా ప్రధానంగా కావలసినదిఆరోగ్యం.ఆరోగ్యంఅంటే అన్నుక్రోలు, ఔషధశాలలుయివ్వైసాదించేది కాదు. ప్రజలలో సహజంగా పారిశుద్ధ్యంపట్ల ఆసక్తి వుండాలి. ఆరోగ్యకరమైన అలవాట్లు వుండాలి. అప్పుడు ఔషధాలఅవసరమేవుండదు. ప్రజల ఆరోగ్యం పూర్తి వికాసం పొందాలంటే మనస్సును సేదదీర్చే విశోద కాలక్షేపం అవసరం. దేహానికి ఆహారం వలె మనస్సుకు విజ్ఞానం కావాలి. ఇది ప్రజలకు నాటకాలు పాటలు, భజనలవంటి వాటిద్వారా సమకూర్చబడుతుంది. వీటివల్ల వినోదం, విజ్ఞానం లభించడమేకాక ప్రజలలోసామూహిక చైతన్యం విస్తరిస్తుంది.

ఇప్పుడు కడప-కర్నూలు కాలవ ప్రాంతం గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. ఇది రెండు జిల్లాలలో కలసుదీర్ఘమైన ప్రాంతం. ఇక్కడ కల 205 గ్రామాలపైచిలుకు నీటిపారుదలకు ఆధారం కడప కర్నూలు కాలవ. ఇక్కడ జనసంఖ్య 9,24,981. ఈ ప్రాంతంలోపరిష్కరించవలసినవి అనేక సమస్యలు వున్నాయి. ఇక్కడ రోడ్లు బాగా లేవు. నేల స్వభావాన్ని బట్టి నాణ్యమైన నిర్మాణం, పోషణ కష్టసాధ్యమైనవి. ఇళ్ళు చూడవస్తే ఖైదు కొట్లలా వుంటాయి. పనికల యిళ్ళకుపైకం వెలుతురు ప్రసరించదు. ఆహారంలో అతిముఖ్యంగా అవసరమైన పాలు కూరలు, వుండవు. ప్రజల ఆరోగ్యపు అలవాట్లు రాతియుగాల నాటివి. ఈ ప్రాంతంలో కళలు, వ్యవసాయం తప్పించి వృత్తులు ఆచరణలో లేవు. అందువల్ల రైతులుకేవలం వ్యవసాయంపై ఆధారపడి వుంటారు. ఈ ప్రాంతంలో పశువుల వుపయోగం యెక్కువ. అవి, మనుష్యులు యిందుమిందు ఒక చోట నే నివసిస్తారు. ఈ పరిస్థితులలో యీ ప్రాంతంలో కమ్యూనిటీ ప్రాజెక్టుల పని ప్రారంభించడమే కొంత కష్టం.

వ్యవసాయం, రహదారులు,ఆరోగ్యం యీ మూడింటికి తొలిప్రాధాన్యం యివ్వబడింది. వ్యవసాయాభివృద్ధికై గత రెండేళ్ళుగా చేయబడిన కృషి సత్ఫలితాలను యిస్తోంది. రైతులు పచ్చి యెరువును పుష్కలంగా పెంచుతున్నారు. పొలాలకు గట్లు పోయడంలో శ్రద్ధవహిస్తున్నారు. నల్లూరు గుంటూరులనుండి యీ ప్రాంతానికి వచ్చిన రైతులు భూములను బాగుచేస్తున్నారు. కొన్ని సందర్భాలలో భూములను చవకగా - యెకరం రూ. 30 లు, రూ. 50 లు- కొని వాటిని బాగుచేసి చక్కగా పంటను పండిస్తున్నారు. ఇలా బాగయిన భూములధర యెకరానికి వెయ్యిరూపాయలపైనవలుకుతోంది. పై ప్రదేశాలనుండి వచ్చిన వారి కృషిని చూసి, స్థానికులు కూడ యితోధిక కృషి చేస్తున్నారు. ఇక్కడ జరిగిన కృషి వివరాలు దిగువ యివ్వబడినవి:

1. ధాన్యం అదనపు వుత్పత్తి. 2,700 టన్నులు.

2. సూనెయింజన్లు మొదలగువాని ద్వారా సాగుకు తేబడినఅదనపుభూమి. 164 యెకరాలు.

3. ఎరువు వాడకం.

అ. తవ్విన పెంట యెరువు గంటల సంఖ్య. — 383.

ఆ. పశువుల యెరువు నిల్వకు. — 109.

ఇ. ఎరువుగానాడిన సూనె పిట్టులు. 1,755 మణుగులు.

ఈ. పట్నపు పెంట యెరువు, పచ్చి ఎరువు-52,380 మణుగులు.

ఉ. పంపకంచేయబడినసరాసాయనఎరువులు - 11,254 మణుగులు.

ఊ. పచ్చి ఎరువులు పెంచిన నేల - 1,000 యెకరాలు

ఋ. పరవాణి చేయబడిన పచ్చిఎరువు విత్తనాలు - 192 మణుగులు.

4. పంపకం చేయబడిన వుత్తమ విత్తనాలు (వరి) - 1,935 మణుగులు.

5. సూనెయింజన్లు, పంపుసెట్లవంటి పరికరాలు. - 40 (సుమారుగా)

6. ఫలవృక్షాలక్రిందకి తేబడిన అదనపు నేల - 250 యెకరాలు.

7. కూరలకిందకి తేబడిన అదనపు నేల — 692 యెకరాలు.

8. మొక్కల రక్షణ పద్ధతులు అనులు జరుపబడిన భూమి - 353యెకరాలు.

9. ఆధునిక పద్ధతులపై వ్యవసాయం —

అ. జపాన్‌పద్ధతి వరిసాగుకై యేర్పరచబడిన కేంద్రాల సంఖ్య — 61.

ఆ. గట్లద్వారా తేమను నిలిపినప్రాంతం — 1,000 యెకరాలు.

ఇ. పి. 216 పత్తికిందికి తేబడిననేల- 16 యెకరాలు.

10. బాగు చేయబడిన నేల - 641 యెకరాలు.

11. స్వల్పకాలిక ఋణాలకింద యివ్వబడిన సొమ్ము. 1 లక్ష.

12. గ్రామాలలో మొక్కలునాటడానికి పంచిన విత్తనాలు. 100 పౌన్లు.

పశుచికిత్స విషయంలో ప్రాథమిక చికిత్సా కేంద్రాలు స్థాపించబడినవి. రహదారుల విషయంలో ప్రజలవుత్సాహంతో పక్కారోడ్లు నిర్మించబడుతున్నాయి. రూ. 50,500 వ్యయంచేసే 34మైళ్ళరోడ్లు నిర్మాణంలోవున్నాయి. ప్రజలకు పారిశుద్ధ్యం అలవరచడానికై స్వచ్ఛందసేవక బృందాల ద్వారా వీధులువూడ్చబడుతున్నాయి. కొత్తగా కట్టే యిళ్ళకు పెద్ద పెద్ద కిడికీలు అమర్చి ఆవిధంగా ప్రజల దృష్టి వాటి ప్రయోగంపైకి మళ్ళించబడుతోంది. పశువుల పాకలు పరిశుభ్రంగా ఉంచడం నేర్పబడుతోంది. మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించబడుతున్నాయి.

ఈ ప్రాంతంలో ప్రతి గ్రామానికి ఒకమంచినీళ్ళబావి యేర్పాటుచేయాలని వుద్దేశించబడింది. త్వరలోనే 50 బావుల నిర్మాణం పూర్తి కావచ్చు. వ్యవసాయానికి యెక్కువగా తోడ్పడే సహకార సంఘాలను పునరుద్ధరించడం జరుగుతోంది.

(ఆల్ ఇండియా రేడియో సౌజన్యంతో)

ఆయుర్వేద విజ్ఞానం

సూచీముఖయంత్రము

"ఇంజక్షన్"అనగా సామాన్యార్థం తగినపని నుట్టుతో శరీరములోనికి ద్రవమును ప్రవేశపెట్టుట. పిచికారులతోగాని అటువంటిపని ముట్టుతోగాని ఔషధము ప్రవేశపెట్టబడు పద్ధతికి వైద్యశాస్త్రమున ఉపయోగింపబడుచుండుటగా "ఇంజక్షన్"అనుమాట వాడుకలోనున్నది.

వేదకాలముమొదలు, వాగ్భటుని కాలమువరకు మన దేశమున ఆయుర్వేద వైద్యాంగమగు శల్యతంత్రము మిక్కిలి ఉచ్చదశలోనున్నట్లును, సుశ్రుతాది శస్త్రచికిత్సా నిపుణులు గొప్పగొప్పరోగములకు శస్త్రచికిత్సలు సూచీముఖయంత్రప్రయోగములు జయప్రదముగాజరిపినట్లును, ఆయుర్వేద వైద్యశాస్త్రమునకులంకషముగా చదివినవారికి బోధపడగలదు. రెండు వేల సంవత్సరములకుపూర్వమే శస్త్రచికిత్సయందు సూచీముఖయంత్ర ప్రయోగమునందును పూర్వాచార్యుల కుశలనైపుణ్యమునుజూచి ఈ కాలపువారు ఆశ్చర్యమును పొందుచుండ ఆత్యంతమ స్వల్పవిషయమగు "ఇంజక్షన్"ల పద్ధతి ఆయుర్వేదమున లేదనుటగాని, దేశీయవైద్యులు వీనిని ఆచరింపరాదనుటగాని, అంగీకరింపక తప్పదు.

సూచీకాభరణరసనము, సూచీముఖరసనము, పాశుపతాస్త్రరసము, బ్రహ్మాస్త్రరసము, ఆఘోరాస్త్రరసము ఇవి సూచీ వ్యవసనముచే వాడుచుండగురు. వీనినిబ్రహ్మద్వారమునగాని శోలుప్రదేశమునగాని శిరస్సునగాని చీరి సూదితో ఆ ఔషధములు ప్రవేశపెట్టుదురు. రక్తముతో ఔషధము కలియుటతోడనే అపాయనివారియందున్న వాడు కూడ జీవించుననియు కొన్ని ఆయుర్వేద గ్రంథములయందు చెప్పబడినది. వీని వాడుక నేటికిని ఆయుర్వేదవైద్యమున గలదు. వీనిఫలితములను మనము చికిత్సాచరణమునకును గొనుచు చేయున్నాము. రక్తములోనికి ఔషధము నెక్కించుటయే యిందు ప్రధానకర్మ. దీనినే అల్లోపతీయులు రక్తనాళములోనికి కండరములోనికి చర్మములోనికి మన వైద్యశాస్త్రములను పరిశోధించి యే ఇంజక్షన్ అను నామముతో పిలుచుచున్నారు. ఆయుర్వేద సిద్ధాంతము తెలియని అల్లోపతివైద్యులకు ఈ మూల సిద్ధాంతము లేమి తెలుసు.

వివిధవ్యాధులకు ఇంజక్షన్ రూపమున మందులనువాడుపద్ధతి పూర్వికులకు తెలియకపోలేదు చరక, సుశ్రుతాదులగుండియే భిన్నభిన్నశాఖలుగల వివిధవైద్యపద్ధతులు బయలుదేరినవి. ఇందునుగురించినవర్ణన ఆయుర్వేదములో లేదనయు యెక్కువగా ప్రజలు సందేహించుచున్నారు కాని యిది నిజముకాదు. మన శాస్త్రములోను ఈ పద్ధతి స్పష్టముగా నిరూపింపబడియున్నది. రసశాస్త్రములో ఇట్లు చెప్పబడియున్నది.

"రక్తభేషజ సంపర్కాన్ మృతావస్థాపిజీవతి" కొన్ని సంవత్సరముల క్రిందట విదేశీయులయెదుట శ్రీ జగదీశచంద్రబోసు మన మూతికాభరణ రసముతో ఒకకప్పకు, ఈఔషధమును ప్రయోగించి దాని జీవము పైనను, హృదయగతిపైనను ఆశ్చర్యకరమయిన బలమును కలుగజేసినవిషయము మనకు విదితమైయున్నది.

"సూదులచే ఔషధముల ఉపయోగము ప్రకృతకాలమున పాశ్చాత్య వైద్యులు నూరులనుండి ఔషధముల ఉపయోగించుటవిదితము. ఇట్టిప్రయోగములయందును ప్రాచీనకాలమునాటి ఆర్యులు నేర్పరులనుట కనేకప్రమాణములు కనబడుచున్నవి. నవీన యంత్రశస్త్రముల స్వరూపము, ప్రయోజనము పరిశీలించి చూచినచో, నేటివన్నియు చాలవరకు ప్రాచీనకాలపుఆయుర్వేద శాస్త్రము వాటినానుసరించియేర్పడినవే ననిగూడ తెలియగలదు. ఈ విషయములు విస్తారముగా తెలుసుకొనువారు. "సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆఫ్ హిందూస్"అను గ్రంథము శ్రీ గిరీంద్రనాథ ముఖర్జీగారు రచించినది యిందు చూడవచ్చును. నేడువిదేశవైద్యంలో వాడుకలోనున్న యంత్రశస్త్రములన్నిటి ఆయుర్వేదమునసరించి యేర్పడినవే నని తెలియగలదు.

మన వైద్యశాస్త్రమున ఇట్టి పనులకు తగు యంత్రసాధనములు లేవని వాద సౌకర్యమునకై, అంగీకరించినను, అవసరమునుబట్టి నూతనయంత్ర పరికరములనిర్మించుకొనుటకుగాని, వాడుటకుగాని శాస్త్రకారులు అనుజ్ఞ యిచ్చియేయున్నారు. నేడు 'ఇంజక్షన్'లనైనా డిబడు చలుపకములుపిచికారీలు దేశకాల పరిస్థితులనుబట్టి అందరును పరిగ్రహింపతగినదేననుటకూడ శాస్త్రరీత్యా వైద్యవాక్యములవల్ల సిద్ధించుచున్నది. ఈ పరిస్థితులలో ఔషధమును శరీరములోనికి ప్రవేశపెట్టు సూచీముఖయంత్ర సాధనము మనకు లేదని చెప్పవారుండరు. ఇక నీవిషయమును ఆయుర్వేదవైద్యశాస్త్రసమ్మతమేయగునో, ఆశాస్త్రమునందు చెప్పబడిన సాధనములతో, ఆ ఔషధములతో నాడక, నవీన పరికరములతో నవీన ఔషధములను ఏల వాడుచున్నారను ఆక్షేపణ రాగలదు. ఈ ప్రశ్నకు లోకప్రవృత్తియే సమాధానమీయగలదు. దేశకాల పరిస్థితులనుబట్టి మార్పునొందనదేదియును లేదు. చైతన్యమయమగు లోకము యెడతెగకఅభివృద్ధినొందుచున్నప్పుడు లోక శ్రేయమునుగోరి ప్రవర్తిల్లినశాస్త్రములును అభివృద్ధినొందుచుండుట సహజము. నేటి 'సిరంజి' నిర్మాణము నాజూకుగానున్నప్పుడు. మనము దానినివాడుట తప్పనుటేని, ఇట్టిసౌకర్యములను ఉపయోగించుకోలేకపోవుటము ఈ కాలమున ఉండుటయే ఒక తప్పుగాపచ్చును. మానవ బాధానివారణమే వైద్యశాస్త్ర ప్రయోజనము. ఆనలు ఈ పద్ధతి మంచిదికాదని వాదించు వైద్యులు లేరు. ఇందునమ్మకముండివాడగోరువారు ఆయుర్వేద సూచీముఖయంత్రశిక్షణపొందుటయే ప్రతివైద్యుడి కర్తవ్యము. శిక్షణపొందిన ప్రజాసామాన్యమునకు మనవైద్యముపై అదరాభిమానములు పుష్కలాభివృద్ధికి మలయమార్గముల ననుసరింపవలసియున్నది.

డా॥ డి. హనుమంతరావు

వాడేయ్యవ్యాపారరుజు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

(కర్దారు రేట్లు)

హైద్రాబాద్ 25-6-1954

120 శేర్ల పల్లాకిక్కంటికి

వస్త్రు	125-0-0 158-0-0
పెసళ్ళు	23-0-0 25-0-0
పొద్దుతిరుగుడు	43-8-0 45-0
నెంబర్లు	48-0-0 50-0-0
[illegible]	41-0-0
సాంబర్లు	51-8-0 58-8-0
నూకలు	28-0-0 33-0-0
గోధుమలు	48-0-0 53-8-0
కందులు పెద్దవి	23-0-0 24-8-0
కందులు చిన్నవి	20-0-0 20-8-0
మినుములు	30-0-0 34-4-0
బంకలు	25-0-0 26-0-0
సెనగలు	30-4-0 31-0-0
ఉలవలు	20-8-0 22-0-0
పెల్లం	48-0-0 52-0-0
తెల్లజొన్నలు	31-0-0 36-0-0
మిరపకాయలు	250-0-0 305-0-0
ఉల్లిగడ్డ	15-0-0 16-12-0
చింతపండు	100-0-0 135-0-0
కుసుమలు	29-0-0 33-0-0
తెల్లనువ్వులు	85-0-0 100-0-0
ఇలాతిపలుకుచిన్నది	48-8-0 49-0-0

(సంచి 1 కి)

ఆముదాలు	38-0-0 40-8-0
పెద్ద కందిపప్పు	33-0-0 34-0-0
చిన్న కందిపప్పు	29-0-0 31-0-0
సెనగపప్పు	36-0-0 37-0-0
పెసరపప్పు	40-0-0 41-0-
మినుపపప్పు	50-0-0 52-0-0
లంకపిండి	35-0-0 36-0-0

16 శేర్ల మణుము

ఫనియాలు	7-0-0 8-8-0
జీలకర్ర	4-8-0 4-12-0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0-0 130-0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినసరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

బొంబాయి మార్కెట్టు

బొంబాయి జూన్ 25

ఖండగారం॥ 1కి	83-14-0
ఖండీ కు॥ 100కి	150-6-0
నవరసం	57-2-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జూన్ 25

ప్రారంభం	33-77
ముగింపు	33-90

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.

ఢిల్లీలో చైనాప్రధానికి బ్రహ్మాండమైన స్వాగతం

సిండియా విధానంపై చౌ ఎన్ లైకు వైస్ ప్రెసిడెంట్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25

భారత ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై మూడు రోజుల మకాం వేయడానికిగాను నేటిఉదయం యిక్కడికి వచ్చిన చైనాప్రధాని, విదేశాంగమంత్రి అయిన మిస్టర్ చౌ ఎన్ లైకు బ్రహ్మాండమైన స్వాగతం యివ్వబడింది.

చైనా ప్రధానిని తీసుకొని వచ్చే ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానం ఉదయం 7-15 గంటలకు పాలం విమానాశ్రయం చేరింది.

కేంద్రమంత్రులు,విదేశరాయబార కార్యాలయాల అధినేతలు, సీనియర్ సివిల్ మరియు మిలటరీ అధికారులు తదితర ప్రముఖులుపార్లమెంటుసభ్యులు చైనావ్రధానికిఘనస్వాగతంయిచ్చారు.

విమానాశ్రయంవద్ద ఒకచిన్న ప్రకటన చేస్తూ చౌ ఎన్‌లై చైనాప్రభుత్వం ప్రజల తరఫున భారత ప్రభుత్వం ప్రజలకు అభినందనలు తెలిపారు. "భారత ప్రభుత్వం ప్రజలయెడ తమమిత్రత్వానికి చైనా ప్రభుత్వం, ప్రజలు చాల ఎక్కువ ప్రాముఖ్యము నిస్తారు. చైనా భారత దేశాల 90 కోట్ల ప్రజానీకము స్నేహబంధం, శాంతిఆసియాపరియు ప్రపంచ శాంతిని నెలకొల్పడంలోచాల ముఖ్యపాత్రను వహించును"అనిఆయన పేర్కొన్నారు.

ప్రధానినెహ్రూ చిరునవ్వుతోవచ్చి కరచాలనం చేసి చైనా ప్రధానిని అభినందించారు. చైనా ప్రధాని నల్లటి చైనా సూటుబొత్తాములుగలకోటుతో నున్నారు. దానికి తగిన టోపీని కూడ ధరించారు. "స్వాగతం" అని చెప్పడం ద్వారా నెహ్రూ ఆయనను అభినందించారు. చైనా ప్రధాని బదులుగా "కృతజ్ఞతలు" అనిచెప్పి కరచాలనంచేశారు.

విమానం పాలం విమానాశ్రయం చేరేటప్పుడు చౌ ఎన్ లై పాండాబాడ్ "ఇండియా - చైనా భాయ్‌భాయ్" ఆసియా సాయకులిరువురూ పరస్పరం ఒకరినొకరు అభినందించుకొన్న తరువాత వందనస్వీకారానికిగాను చైనా రాయబారి, చౌ ఎన్ లై నెహ్రూ ప్రెసిడెంటు మిలటరీ కార్యదర్శి వరసగా నిలబడినారు. ఈ సమయం ఇండియన్ ఆర్మీ, వైమానిక దళంకు చెందిన 100 మంది సైనిక వందనం చేశారు. మిలటరీ బ్యాండు చైనా జాతీయగీతాన్ని పాడింది.

సుమారు 5000 మంది ప్రజలు చైనా నాయకుడికి స్వాగతం యివ్వడానికి విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయం వెలుపలగల జననమూహంలో పార్లమెంటు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, పార్టీపాలిట్ బ్యురోసభ్యుడు శ్రీ ఇ ఎమ్. ఎస్. నంబ్రూదిరిపాడ్ గారలున్నారు తెల్లవారుజామునే ప్రజలు విమానాశ్రయం వైపు వెళ్ళడం ప్రారంభించారు. విమానాశ్రయంనుండి గల 12 మైళ్ళ మార్గంవెంట చైనాప్రధానినిదర్శించగోరు ప్రజానీకంబారులు తీర్చి నిలబడి ఉండి. "భారత చైనాల మైత్రి చిరకాలం వర్ధిల్లాలి", "సామ్రాజ్యవాదులు ఆసియాను విడిచిపెట్టాలి" అనే నినాదాలుగల కాగ్జుతో ఇండియా-చైనా మైత్రి సమితివారుస్వాగతం ఏర్పాటు చేశారు.

అమెరికా, జపాను రాయబారులు స్వాగత సందర్భంలో హాజరుకాలేదు. మిగతా దేశాల రాయబారులంతా హాజరైనారు.

భారత నాయకులలో డా॥ కె. ఎన్. కట్జు గుల్జారీలాల్‌నందా, అనంతశయనం అయ్యంగార్, బ్రహ్మప్రకాశ్ పార్లమెంటు సభ్యులు ఉన్నారు.

అధికారఉత్సవాలు పూర్తిఅయిన తరువాత చైనా ప్రధాని ప్రజలఅభినందనలన్ని గ్రహించడానికి తిన్నగా వారి వద్దకు నడిచి వెళ్ళారు. ప్రజలంతా హర్షధ్వానాలు చేశారు. రాజధానిలో గల చైనాప్రజలు ప్రత్యేక బ్యాండు వాయించారు. వారితరఫున కొందరు పిల్లలు పూలగుత్తులు బహూకరించారు. ఇండియా-చైనా మైత్రి సమితితరఫున ఆయనకు పూలమాల వేయబడింది.

అప్పుడు ప్రధాని చౌ ఎన్ లైను పత్రికా విలేఖరులవద్దకు గొనిరాగా ఆయన చైనా భాషలో చిన్నప్రకటన చదివారు. ఆ ప్రకటనను చైనారాయబార కార్యాలయంలోని ఒక ఉద్యోగి హిందీలోకి, ఇంగ్లీషులోనికి తరుమా చేశారు.

భారత ప్రభుత్వ ఫిల్మువిభాగ చైనా ప్రధాని రాకను ఫిల్ము తీశాయి. ఇవి ఇండియాలోను, చైనాలోనుప్రదర్శించబడుతాయి.

కొందరు పత్రికా విలేఖరులతోకరచాలన చేసిన తరువాత చౌ ఎన్ లై ప్రభుత్వ కారులో రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు.

తాను ఢిల్లీకి వచ్చాక చైనాప్రధాని చేసిన మొదటి పని రాజఘాట్‌కు వెళ్ళి మహాత్మా గాంధీసమాధిపై పూలమాల వేయడం. సమాధివద్ద రెండునిమిషాలు నిశ్చలంగా నిలబడి తరువాత ఆయన ఆ ప్రదేశం విడిచారు.

చైనా ప్రధానిని అభినందించడానికి రాజఘాట్‌వద్ద సుమారు 2000 మంది ప్రజలు చేరియున్నారు. "ఇండియా-చైనా మైత్రి చిరకాలం వర్ధిల్లాలి"అని వారు నినాదాలు చేశారు. చైనా ప్రధాని తనచేతిని ఆడించడం ద్వారా హర్షధ్వానాలకుసమాధానంయిచ్చారు. తన చెప్పులను బయట విడిచి అయన సమాధిలోపలకు వెళ్ళారు.

రాజఘాట్‌నుండి చైనా ప్రధాని విదేశాంగ మంత్రాంగపు కార్యాలయానికివెళ్ళి ప్రధానినెహ్రూతోసమావేశమైనారు. అయనవెంట యిరువురు సలహాదార్లు, అనువాదకుడుఉన్నారు. యిది లాంఛనప్రాయమయిన సమావేశము.

భారతప్రధానితో అరగంటమాట్లాడి, చైనాప్రధాని వైస్-ప్రెసిడెంటు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ఆయన ఇంటివద్దకలిశారు. రెండు నిమిషాలపాటు ఆయన వైస్‌ప్రెసిడెంటుతో గడిపారు వారు ప్రపంచసమస్యలు నాటిపట్ల చైనా, ఇండియా వైఖరులను గురించి సామాన్యచర్చలు జరిపారని తెలుస్తున్నది. ఇండియా-టిబెట్ ఒడంబడికలోని అంశాలను ఇతరదేశాలు ఆమోదించాలని ఇండియా కోరుతున్నదని డా॥ రాధాకృష్ణన్ చైనా ప్రధానికి చెప్పినట్లు తెలుస్తున్నది. భారతదేశము దేశములోను, ప్రపంచంలోను శాంతిని కాంక్షిస్తున్నది. శాంతినికోరడం తన బాగుకోరడేనని ఆయన చెప్పారట.

ఇండియా కామన్ వెల్తులో సభ్యత్వాన్ని కలిగిఉండడం కామన్ వెల్తు శాంతియుతపాత్రను అవలంబించడంలో అడ్డుపడక అంతర్జాతీయ వ్యవహారాలపట్ల ప్రత్యేకవైఖరిని కలిగిఉండడానికి తోడ్పడిందని డా॥ రాధాకృష్ణన్ చైనాప్రధానికి చెప్పినట్లు తెస్తున్నది. కామన్ వెల్తు సభ్యత్వము కలిగి నిర్ణీతవిధానం ఏర్పరచుకోడంలో బ్రిటన్‌కు ఇండియా ఒత్తిడి తెలుస్తున్నది. భారతదేశం యితరదేశాల వ్యవహారాల్లో జోక్యంకలిగించుకోదు. తన వ్యవహారాల్లో అన్యులజోక్యాన్ని సహించదు. చైనాప్రధాని చౌ-ఎన్-లై వైస్-ప్రెసిడెంటు తెలిబుచ్చిన అభిప్రాయాలను అభినందించారని తెలుస్తున్నది.

తరువాత చైనా ప్రధాని, ఆయన బృందం ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొన్నది.

నేరస బాలికలకు రిమాండ్ హౌస్

స్థాపనకు రాష్ట్రప్రభుత్వ సంకల్పం

హయిద్రాబాద్, జూన్ 25

వ్యభిచారనిరోధచట్టం క్రిందికి రాకున్నా యితరకేసులలో విముక్తులైన బాలికలకొరకు ఒకరిమాండ్ గృహాన్ని ఏర్పాటుచేయాలని హయిద్రాబాదు ప్రభుత్వం సంకల్పించింది.

ఈ గృహ నిర్వహణ ప్రభుత్వము ద్వారా జరగాలే కాక బాధ్యతగల సమాజసేవాసంస్థలకు దానిని అప్పగించాలా అనే విషయం పరిశీలనలో ఉంది.

ఇండియా పట్ల అమెరికా ఆసక్తి

సాంఘిక సమస్యలు

5

ఇండియా జనాభాలో సూటికి 40 మొదలు 45 మంది ఉద్యోగాలుచేస్తూ సంపాదనపరులై వున్నారు. వీరిలో మూడింట రెండు వంతులమంది వ్యవసాయంకాని, తత్సంబంధమైనపనులు కాని చేసుకొంటున్నారు. మొత్తము జనాభాలో సూటికి 1.5 లోపు మంది సుమారు పదిలక్షలమంది- ఫ్యాక్టరీల వంటి పారిశ్రామిక సంస్థలలో కార్మికులుగా పనిచేస్తున్నారు.

కార్మికులు జీవిస్తున్నతీరు చాలా అధ్వాన్నంగాఉంది. గృహవసతిఒకటి చాలా దుర్భరంగాఉన్నది. కార్మికులకు కావలసిన ఉపకరణాలు తగినన్నిలేవు. కార్మికులుపనిచేసేచోట్ల గాలి, వెలుతురులు బాగాలేవు. మాపులన్నీ క్రిక్కిరిసినట్లుంటాయి. పనిచేయడానికి గాను పనివారికిఇవ్వబడుతున్న శిక్షణ చాలాతక్కువ. పనివారి జైనందిన పరిస్థితి ఇలావుంది, కార్మికులకు సెలకడగాపనులు లేవు. కొన్నిబుతువులలోనే కార్మికులకుయెక్కువపని వుంటున్నది కూడాను.

యీ సమస్యలతీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. కార్మికుల గృహవసతిని బాగుచేయడానికి, కార్మికుల ఆరోగ్యాభివృద్ధికి, విద్యావ్యాప్తికి, ఫ్యాక్టరీలను తనఖీచేయడానికి తదితర విధాలుగా కూడా వారిసాంఘికాభివృద్ధికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నది ప్రయత్నిస్తూ పారిశ్రామికుల తోడ్పాటుతో ఫ్యాక్టరీలలో పనివారికి శిక్షణనిచ్చే విధానాన్ని కేంద్రప్రభుత్వం, ప్రదేశ్ ప్రభుత్వాలు 1946 లో ప్రారంభించాయి. పారిశ్రామిక కార్మికులకు క్రొత్తగా ఇళ్ళను నిర్మించడం పంచవర్ష ప్రణాళికలో ఒకభాగం ఇటువంటి ఇళ్ళనిర్మాణం అప్పుడేజరుగుతూన్నది కూడాను. ఈనాడు భారతీయ కార్మికులు [illegible] పనిచేసేతీరు ఇంకా బాగుపడవలసినదని భావించవచ్చు.

ఇండియాలో కార్మిక సంఘాలు అభివృద్ధిచెందలేదనిచెప్పాలి. ఈ విధముగా చూస్తే ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులే బాగా సంఘటితమయినవారు. ఈతరబడి ఫ్యాక్టరీ కార్మికులు 50 లక్షలమందిలోనూ 20 లక్షలమంది కార్మికులు సంఘటితమయినారని అంటున్నారు. అన్నిరకాలైనపనులు చేస్తున్న కార్మికులు 16 కోట్లమంది ఉండగా కార్మికసంఘాలలో సభ్యులయినవారు 30 లక్షలమంది అని అంటున్నారు. రైల్వేకార్మికులు చాలా యెక్కువగా సంఘటితమయినారు. ముఖ్యంగా పెద్ద పెద్ద పారిశ్రామికకేంద్రాల్లో కార్మిక సంఘాల పటుకుబడి చాలా యెక్కువగా వున్నది.

దేశములోని ప్రధానమయిన కార్మిక సంఘాలు రాజకీయ పక్షపాతాల కారణంగా విభజించబడిఉన్నాయి. వివిధ సంఘాల అనుబంధం తమఆర్థిక శ్రేయస్సును దృష్టిలో వుంచుకొనిగాక రాజకీయ పక్షపాతాలనే ఎక్కువగా దృష్టిలో వుంచుకొని జరుగుతున్నది. యీ కారణంవలన అక్కడ గ్రేడ్ యానియన్ విధానం శక్తివంతంగాలేదు. కార్మికులకు చదువునంధ్యలు చాలా తక్కువగా వచ్చి యుండటంవలననూ, చాలా దరిద్రులుగా వుండటంవలననూ, కార్మికసంఘాలకు కార్మికుల కంటే బయిటివారే ఎక్కువగా నాయకత్వం వహిస్తున్నారు. యిటువంటి వారిలో చాలామంది రాజకీయ నాయకులు. వీరు రాజకీయపార్టీలకు నాయకత్వం వహించిఉండటం కూడా చాలావరకు కద్దు.

ప్రస్తుతము ఇండియాలో సూటికి 80 మంది నిరక్షరాస్యులు. దేశములో ఏదైనా అభ్యుదయం సాధించాలంటే అందుకుముందు దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని, అ